

ఉష్ణోగ్రత (అంచనా) 25-5-2025	గరిష్ఠం	కనిష్ఠం
గుంటూరు	35	27
తెనాలి	34	27
నరసరావుపేట	35	26
బాపట్ల	34	28
రెంటచింతల	35	26
చీరాల	34	28

వేగం.. ప్రమాదం

నియంత్రించలేక.. నైపుణ్యం కొరవడి..

అధిక సీసీ సామర్థ్యం కలిగిన బైక్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఈ బైక్‌లపై ఊహకందని స్పీడ్‌తో వెళ్తూ వేగాన్ని నియంత్రించలేక ప్రమాదాల భారిన యువకులు, విద్యార్థులు పడుతున్నారు. దీనికి తోడు ఈ మధ్య చాలామంది టీనేజర్స్ కారు డ్రైవింగ్‌పై ఆసక్తి చూపుతున్నారు. గేర్లులేని కార్లు అందుబాటులోకి రావడం వాటిని నడిపే నైపుణ్యం వారిలో లేకపోవడం వంటి కారణాలు కూడా ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

(గుంటూరు(తూర్పు) - ఆంధ్రజ్యోతి)

- వేగం.. ఆపై నిద్రమత్తు.. బాపట్ల జిల్లా స్టూవర్టుపురంలో ఆరుగుర్ని బలితీసుకుంది.
- రైల్లో వస్తున్న స్నేహితుడ్ని తీసుకువచ్చేందుకు అర్ధరాత్రి వెళ్తూ రోడ్డు పక్కన ఆగిన లారీ చీకట్లో కానరాక ఢీకొని తెనాలి సమీపంలోని అంగలకుదురులో ఓ యువకుడు మృతి చెందాడు.

ఇలా.. శుక్రవారం తెల్లవారుజామున గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పది మంది చనిపోయారు. ఇలా తరచూ జరిగే రోడ్డు ప్రమాదాల్లో ఎందరో మరణిస్తున్నారు. మద్యం మత్తులో, సెల్‌ఫోను మాట్లాడుతూ, రాంగ్‌రూట్ ఇలా అనేక చిన్నపాటి నిర్లక్ష్యాలతో విలువైన ప్రాణాలను పణంగా పెడుతున్నారు. ప్రమాదం అంటే ఒక వ్యక్తి రోడ్డున పడటం కాదు. ఒక కుటుంబం రోడ్డున పడటం... అని ఓ యువ హీరో ఆవేదన వ్యక్తం చేశాడు. అంటే ఇక సామాన్య, మధ్య తరగతి కుటుంబాల్లో పరిస్థితి అర్థం (మిగతా 6వ పేజీలో)





నిర్లక్ష్య ప్రయాణాలతో ప్రమాదాలు

- ట్రాఫిక్ రూల్స్ పట్టని వాహనదారులు
- రోడ్డు ప్రమాద మృతుల్లో యువతే అధికం
- హెల్మెట్టితో రక్షణ అంటున్నా పట్టించుకోని బైకర్లు
- ప్రమాదాలు తగ్గించాలన్న లక్ష్యాలు ప్రణాళికలకే పరిమితం


వేగం.. నిర్లక్ష్యం.. రాంగ్‌రూట్.. ఓవర్‌టేక్.. మద్యం మత్తులో.. ప్రయాణాలు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఎందరినో బలి తీసుకుంటున్నాయి. జాతీయ రహదారు లైనా.. రాష్ట్ర రహదారులైనా.. గ్రామీణ రోడ్లు అయినా వాహనదారులు పట్టించుకోకుండా దూసుకెళ్తూ మృత్యు దరికి చేరుతున్నారు. జనసంచారం ఉన్నా.. రద్దీ మార్గా లైనా.. ట్రాఫిక్ రూల్స్‌ను వాహనదారులు ఏ మాత్రం పట్టించుకోవడంలేదు. దీంతో వాహనాలు ఢీకొని ఎందరో మరణిస్తుండగా వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. తీవ్రగాయాలతో జీవచ్ఛవాలుగా మారుతున్న వారు ఎందరో ఉన్నారు. నిత్యం ఎక్కడో ఒక దగ్గర ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా.. ఎందరో మరణిస్తున్నా.. వాహనదారుల్లో నిర్లక్ష్యం మాత్రం తగ్గడంలేదు. ర్యాష్ డ్రైవింగ్.. స్నేక్‌డ్రైవింగ్‌లతో యువత తమతో పాటు రోడ్డుపై వెళ్తున్న వారిని బలితీసుకుంటున్నారు. 2025లో గుంటూరు జిల్లాలో జరిగిన ప్రమాదాల్లో 490 మంది ద్విచక్రవాహన దారులు మృతి చెందగా వారిలో దాదాపు 70 శాతం వరకు యువకులే ఉన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

సిఫార్సులతోనే లైసెన్సు

అమెరికా వంటి దేశాల్లో డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవడం క్లిష్టమైన ప్రక్రియ. అనేక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలి. అందుకే అక్కడ లైసెన్స్ వచ్చిన వారు పార్టీ కూడా ఇస్తుంటారు. కానీ మనదేశంలో 78 శాతం వరకు లైసెన్స్‌లు సిఫార్సుల మేరకే జారీ అవుతూ ఉంటాయి. అందుకే ఇక్కడ వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన ఉండదు.

స్పీడ్‌గన్‌తో.. నియంత్రణ

వాహనాల అధిక వేగాన్ని అరికట్టేందుకు స్పీడ్‌గన్‌ను గుంటూరు సమీపంలోని మానస సరోవరం వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేశారు. దీంతో వాహన దారులు ఈ ప్రాంతంలో నెమ్మదిగా ప్రయాణిస్తుండటంతో ప్రమాదాలు ఇటీవల చాలా వరకు తగ్గాయి. ఇలా స్పీడ్‌గన్‌లతో ప్రమాదాలు నియంత్రించే అవకాశం ఉండటంతో ఇటీవల రెండో స్పీడ్ గన్ ఏర్పాటుకు రవాణాశాఖాధికారులు చర్యలు చేపట్టారు.



ఆధిపత్య పోరులో.. జంట హత్యలు



పల్నాడులో టీడీపీ నేతలు ఇద్దరి హత్య

- బైకుపై వెళ్తుండగా కారుతో ఢీకొట్టి సోదరుల హతం
- వేరే పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన నిందితులు
- జంట హత్యల్లో పిన్నెల్లి సోదరుల హస్తముందన్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి
- నాడు వైసీపీ హయాంలో.. నేడు కూటమి ప్రభుత్వంలో టీడీపీ నేతల హతం

గుంటూరు, మే 24 (ఆంధ్రజ్యోతి): అసలే పల్నాడు.. ఆపై ఆధిపత్య పోరు. ఎప్పటి నుంచో టీడీపీలో ఉన్న వారు.. ఇటీవల పార్టీ కండువా కప్పుకున్న వారు పెత్తనం కోసం కక్షలు పెంచుకున్నారు. మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో అధికార పార్టీలో ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరుకుంది. ఈ క్రమంలో శనివారం గుండ్లపాడు గ్రామానికి చెందిన తొలి నుంచి టీడీపీలో ఉన్న జెవిశెట్టి వెంకటేశ్వర్లు, ఆయన సోదరుడు కోటేశ్వరరావులు హత్యకు గురయ్యారు. వీరిని అదే గ్రామానికి చెందిన తోట వెంకట్రామయ్య, జెవిశెట్టి శ్రీనివాసరావులు కారుతో ఢీకొట్టి హత్య చేశారు. గుండ్లపాడులో వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ నేత తోట చంద్రయ్య హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది. ఇప్పుడు కూటమి



ఎమ్మెల్యేకు ఘటన గురించి వివరిస్తూ విలపిస్తున్న కుటుంబ సభ్యులు

అధికారంలోకి వచ్చి సంవత్సరం గడవకముందే టీడీపీ నేతల హత్యతో గుండ్లపాడు ఉలిక్కిపడింది. నాడు వైసీపీ హయాంలోనూ, నేడు టీడీపీ నేతృత్వ కూటమి ప్రభుత్వంలోనూ టీడీపీ నేతల హత్యకు గురికావడంతో ఆ పార్టీ వర్గీయుల్లో ఆందోళన నెలకొంది. గుండ్లపాడు గ్రామ టీడీపీలో చంద్రయ్యతో పాటు ఆది నుంచి జెవిశెట్టి వెంకటేశ్వర్లు, ఆయన సోదరుడు కోటేశ్వరరావు కీలకంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. చంద్రయ్య హత్యానంతరం వెంకటేశ్వర్లు పార్టీలో ముఖ్యపాత్ర తీసుకున్నారు. అయితే గతంలో వేరే పార్టీలో ఉన్న తోట వెంకట్రామయ్య వర్గం టీడీపీలో చేరింది. గ్రామంలో రాజకీయ ఆధిపత్యం కోసం వెంకట్రామయ్య ఎంతో కాలంగా ప్రయత్నిస్తున్నారు. అయితే జెవిశెట్టి వెంకటేశ్వర్లు అలియాస్ మొద్దయ్యకు గ్రామంలో పట్టు ఉంది. ఈ క్రమంలో జెవిశెట్టి సోదరులు ఉన్నంతవరకు గ్రామంలో తన ఆధిపత్యం నడవదని వెంకట్రామయ్య భావించాడు. ఈ క్రమంలోనే సోదరుల హత్యకు పథకం రూపొందించాడని తెలుస్తోంది. దీనికి తోడు రెండు నెలల క్రితం గ్రామానికి చెందిన వెంకట్రామయ్య వర్గీయుడైన ఉప్పుతోళ్ల శ్రీనివాసరావుపై టీడీపీలోనే ఓవర్గం దాడి చేసి కాళ్లు విరగొట్టింది. ఆ దాడికి పాల్పడిన నిందితులకు జెవిశెట్టి వెంకటేశ్వర్లు వర్గం మద్దతుగా నిలిచింది.

గ్రామ పెద్దగా ప్రకటనతో కంటగింపు

రెండు రోజుల క్రితం ఎస్పీ శ్రీనివాసరావు గ్రామంలో పల్లెనిద్రకు వచ్చారు. గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా వెంకటేశ్వర్లును సంప్రదించాలని గ్రామస్థులకు సూచించారు. ఆయా ఇబ్బందులను వెంకటేశ్వర్లు తమ దృష్టికి తీసుకొస్తారని ఆయనను ఎస్పీ గ్రామ పెద్దగా ప్రకటించారు. ఈ క్రమంలో ఎస్పీ ప్రకటన నిందితులకు కంటగింపుగా మారింది. శ్రీనివాసరావు కాళ్లు విరగ్గొట్టడం, ఆపై ఎస్పీ కూడా వెంకటేశ్వర్లను గ్రామస్తులు అనుసరించాలని చెప్పడంతో తోట వెంకట్రామయ్యకు రుచించలేదు. ఈ నేపథ్యంలోనే వెంకటేశ్వర్లు, కోటేశ్వరావులను అడ్డుతొలగిస్తే గ్రామంలో ఎదురుండదని భావించి వారిని హత్య చేశారని సమాచారం.

గ్రామానికి వస్తుండగా కారుతో ఢీకొట్టి..

జెవిశెట్టి వెంకటేశ్వర్లు, సోదరుడు కోటేశ్వరరావు, అల్లుడు తోట ఆంజనేయులుతో పాటు సుమారు 12 మంది ద్విచక్ర వాహనాలపై తెలంగాణలో ఓ శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో మిగిలిన వారు మాచర్లలో టీ తాగేందుకు ఆగగా వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు ద్విచక్ర వాహనంపై గ్రామానికి వస్తున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న వెంకట్రామయ్య, జెవిశెట్టి శ్రీనివాసరావు, అలియాస్ బొబ్బలితో పాటు మరో ఇద్దరు కారులో గుండ్లపాడు నుంచి మాచర్లకు వచ్చే మార్గంలో ఎదురుగా వెళ్లి భోజనవీడు మండాది గ్రామాల మధ్యలో సోదరులు వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారు. దీంతో సోదరులు ఎగిరి 100 అడుగుల దూరంలో పడి మృతి చెందారు. ఈ ఘటన జరిగిన పది నిమిషాల తర్వాత వెనుకగా వెంకటేశ్వర్లు అల్లుడు తోట ఆంజనేయులు ద్విచక్ర వాహనంపై రాగా అతడ్ని చూసి నిందితులు కారును అక్కడే వదిలేసి రచ్చమల్లపాడు వెళ్లే డొంక గుండా పారిపోయారు. నిందితుల్లో ఒకడైన జెవిశెట్టి శ్రీనివాసరావు హతులకు పెదనాన్న కొడుకు కావడం గమనార్హం.

పిన్నెల్లి హస్తంపై ఆరోపణలు

వెంకటేశ్వర్లు సోదరుల హత్యలో వైసీపీ వర్గీయులు, ప్రధానంగా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి హస్తం కూడా ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వెంకటేశ్వర్లు సోదరుల హత్యతో టీడీపీలోని ప్రత్యర్థి గ్రూపుతో పాటు గ్రామంలో వైసీపీ ఆధిపత్యానికి కూడా ఎదురుండదనే కారణంతోనే జంట హత్యలు జరిగినట్లు టీడీపీ శ్రేణులు భావిస్తున్నాయి. సోదరుల హత్యలో పిన్నెల్లి పాత్ర ఉందని హతుల కుటుంబసభ్యులు, గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. సమాచారం తెలిసిన వెంటనే సోదరుల కుటుంబంలోని మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను చూసి కన్నీటి పర్యంతమయ్యారు. వెంకటేశ్వర్లుకు భార్య అచ్చమ్మ కుమారుడు ఆంజనేయులు, కూతురు అనురాధ ఉన్నారు. కోటేశ్వరరావుకు భార్య గాలమ్మ, కుమారుడు లక్ష్మయ్య ఉన్నారు. సోదరుల హత్య గ్రామంలో విషాదాన్ని మిగిల్చింది. వరుస ఘటనల నేపథ్యంలో గ్రామంలో ఎప్పుడు ఏం జరుగుతుందోనని సర్వత్రా భయాందోళనలు నెలకొన్నాయి.

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

జంట హత్యలు జరిగిన ప్రాంతాన్ని ఎస్పీ కంచె శ్రీనివాసరావు పరిశీలించారు. హత్య జరిగిన కోణాన్ని, వాహనాన్ని, మృతదేహాలను పరిశీలించారు. మాచర్ల పట్టణ సీఐ పచ్చిపాళ్ల ప్రభాకరరావు, వెల్దుర్తి ఎస్ఐ సమందర్‌వలి, విజయపురిసౌత్ ఎస్ఐ మహ్మద్ షఫి, ఎంపీఐ శేషురెడ్డిల నుంచి సమాచారం సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.



ఎస్పీ శ్రీనివాసరావుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

శాంతిభద్రతలకు పిన్నెల్లి సోదరుల విఘాతం : బ్రహ్మారెడ్డి

హైదరాబాదులో ఉన్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి జంట హత్యల విషయం తెలుసుకున్న వెంటనే హుటాహుటిన రాత్రికి గ్రామానికి (మిగతా 6వ పేజీలో)

మాటలు కాదు.. ఫలితాలు కావాలి

- బర్లీ పొగాకు కొనుగోళ్లపై కంపెనీలకు ఆదేశాలు
- గ్రేడ్ల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదు
- మార్టూరులో రైతులతో ముఖాముఖిలో మంత్రి అచ్చెన్నాయుడు
- ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యలు తప్ప వేరే మార్గం లేదన్న రైతులు
- సాగుకు ముందు ధర ఆశ చూపి కంపెనీలు ఇప్పుడు వంచించాయని ఆగ్రహం

(బాపట్ల, ఆంధ్రజ్యోతి) 'మాటలు కాదు.. ఫలితాలు కావాలి. బర్లీ పొగాకు రైతులకు న్యాయం జరగాలి. ఒక్క రైతు మరణం కూడా జరగకూడదు. ధర ఆశచూపి.. కొనుగోళ్లపై హామీ ఇచ్చి ఇప్పుడు ఎందుకు తప్పుకు తిరుగుతున్నారు. ప్రభుత్వం పదేపదే ఆదేశిస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు. లాభాలు వచ్చినప్పుడే కాదు కష్టాల్లోనూ రైతుకు అండగా కంపెనీలు ఉండాల్సిందే. ఏ ఒక్క రైతు కూడా ధర విషయంలో బేలపడి ఉసురు తీసుకునే పరిస్థితి రావద్దు. కంపెనీలు పూర్తి స్థాయిలో బర్లీ పొగాకును కొనాలి. అప్పటికి ఇంకా మిగిలితే మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపి చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తాం..' అని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు పొగాకు కంపెనీలను ఆదేశించారు. బర్లీ పొగాకు రైతుల కష్టనష్టాలపై మంత్రి అచ్చెన్నాయుడి సారథ్యంలో మార్టూరులో శనివారం ముఖాముఖి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తొలుత రైతులు తమ గోడును సబ్‌కమిటీ ఎదుట వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్య తప్ప వేరే మార్గమే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది కంపెనీల ప్రతినిధులు ఇంటింటికి తిరిగి బర్లీ పొగాకు సాగు చేయాలని కోరాయని, ప్రస్తుత సంక్షోభానికి కారణం వారేనని రైతులు వాపోయారు. ధర ఆశ చూపి నిలువునా వంచించాయంటూ జీపీఐ కంపెనీ వ్యవహారశైలిపై మండిపడ్డారు. సాగు చేసేటప్పుడు ఓ మాట ఇప్పుడు ఓ మాట మాట్లాడుతున్నారని, ఏజెంట్లు కనీసం తమ ఫోన్లు కూడా ఎత్తడం లేదన్నారు.



ధర దక్కడం లేదని నేతలకు గోడు వెళ్లబోసుకుంటున్న మహిళా రైతు

మొత్తం కొనాల్సిందే...

సమావేశానికి హాజరైన కంపెనీల ప్రతినిధులు తాము కొనబోయే గణాంకాలను చెబుతున్న క్రమంలో ఇప్పటి వరకు ఎంత కొన్నారని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. రైతుల్లో భరోసా నింపాల్సిందేనని దానికి ఏం చేయగలరో చెప్పండని నిలదీశారు.



పొగాకు రైతుల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే ఏలూరి

జీపీఐ 15,000 మిలియన్ కేజీల పొగాకు, ఐటీసీ 8,000 మిలియన్ కేజీల కొనుగోలుకు సుముఖత వ్యక్తం చేయడంతో మిగిలినది ఎవరు కొంటారని ఆయన ప్రశ్నించారు. రైతుల దగ్గర ఉన్న నిల్వలు 70,000 మిలియన్ కేజీలని గణాంకాలు చెబుతుంటే ఈ కోతల లెక్కలెందుకని మంత్రి ప్రశ్నించారు. చివరి ఆకు వరకు కొనాల్సిందేనని, అందుకు ప్రభుత్వం నుంచి కావాల్సిన సహాయం ఏమిటో కూడా చెప్పాలన్నారు.

ధర విషయంలో ఏలూరి ప్రతిపాదన

రైతులు గ్రేడ్లు చేసే పరిస్థితిలో లేరని కొనుగోలులో రెండే ప్రామాణికాలు ఉండేలా చూడాలని సమావేశానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు ప్రతిపాదించారు. లో గ్రేడ్ రకానికి రూ. 5,000 నుంచి రూ.6,000, మీడియం, హై క్వాలిటీ రకానికి రూ.12,000 ధర ఇచ్చేలా చూడాలని మంత్రి ని ఏలూరి కోరారు. పొగాకు సాగును భవిష్యత్తులో అయినా రెగ్యులరేట్ చేయడానికి ఓ సెల్ఫ్ మా నిటరింగ్ బోర్డు ఉండేలా చొరవ తీసుకోవాలన్నారు. మంత్రి రవికుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమను నేరుగా రైతుల వద్దకే వెళ్లి వారి సమస్యలు విని భరోసా కల్పించే చర్యలు తీసుకోవాలని చెప్పారన్నారు. సమావేశంలో వ్యవ సాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు, ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్, టుబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్, ఏడీ విశ్వసే, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ సురేష్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్, కలెక్టర్ వెంకటమురళి,అధికారులు, పొగాకు కంపెనీల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు

మీ కుటుంబ సభ్యులలో, బంధుమిత్రులలో, సహోద్యోగులలో ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా ? అయితే వారికి తీపి గుర్తుగా ఆంధ్రజ్యోతి ద్వారా అందించండి

పదవీ విరమణ శుభాకాంక్షలు

ఆంధ్రజ్యోతి అందిస్తోంది



ఆంధ్రజ్యోతి కార్యాలయం వెంగళాయపాలెం గ్రామం, శివశంకరీ దేవాలయం దగ్గర, గుంటూరు రూరల్ (మం) గుంటూరు

గుంటూరు : 99854 03281, 99854 11219, మంగళగిరి : 98484 11050, 99854 03281,
బాపట్ల : 9985411227, 99854 03281, పొన్నూరు : 985411227, 99854 03281,
తెనాలి : 9985411227, 9985402292, 99854 03281, రేపల్లె : 9985411227, 99854 03281,
సత్తెనపల్లి : 99854 77867, 99854 03281, పిడుగురాళ్ళ : 99854 01330, 99854 03281,
మాచర్ల : 99854 01690, 99854 03281, నరసరావుపేట : 99854 11226, 9985401330, 99854 03281,
చిలకలూరిపేట : 99854 11220, 99854 11219, వినుకొండ : 99854 03900, 99854 11219, అమరావతి : 99854 03281

31న జడ్పీస్థాయి సంఘం సమావేశాలు

గుంటూరు, మే 24 (ఆంధ్రజ్యోతి): జిల్లాపరిషత్తు స్థాయి సంఘం సమా వేశాలు ఈ నెల 31వ తేదీన ఛైర్‌పర్సన్ కత్తెర హెని క్రిష్టిన అధ్యక్షతన జరుగుతాయని సీఈవో జ్యోతిబసు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే శనివారం ఉదయం 10.30 గంటల నుంచి 1, 2, 4, 7 స్థాయి సంఘాల సమావేశాలు ఛైర్‌పర్సన్ అధ్యక్షతన, 3వ స్థాయి సంఘం సమావేశం శొంఠిరెడ్డి నర్సిరెడ్డి, 5వ స్థాయి సంఘం సమావేశం పిల్లి ఉమా ప్రణతి, 6వ సమావేశం బత్తుల అనురాధ అధ్యక్షతన జరుగుతాయని పేర్కొన్నారు. సభ్యులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

THE PEDANANDIPADU COLLEGE OF ARTS & SCIENCES
Sponsored by the Pedanandipadu Educational Development Society
PEDANANDIPADU (Village & Mandal), Guntur-Dt, 522235

WANTED LECTURERS

Applications are invited from the eligible candidates to teach Commerce, English for Intermediate & Degree Students. **Eligibility:-** For Lecturers **M.Com / MBA** or **MA** with Minimum 55% of Marks. During the Academic Year **2025-26** College will **Re-Open on 05-06-2025.**

NANDI SCHOOL
Sponsored by the Pedanandipadu Educational Development Society
PEDANANDIPADU (Village & Mandal), Guntur-Dt, 522235

WANTED TEACHERS

Wanted Principal, Qualification Any **PG,** with **M.Ed or B.Ed.** (CBSE School Work Experience Preferable) Wanted Teachers to Teach English, Spoken English, Telugu, Social & GK (I to VII) for Primary Classes & Pre - Primary Teachers

Qualification:- D.Ed or **B.Ed** with Minimum 55% of Marks. Interested & Eligible Candidates may apply through E-Mail or in Person on or before 02-06-2025, with their Full Bio Data. Candidates with experience are preferable, Salary negotiable.

CONTACT:-
P.A.S. College, Principal:- 9652324241, 8333931637,
pascollege68@gmail.com
Nandi School:- Head Master:- 9052539696, 8978861585,
nandischool999@gmail.com

Dr. Lavu Rathaiah
Secretary & Correspondent



కాంస్య పతకం పొందిన ముఖేష్

ముఖేష్..షూటింగ్‌లో భేష్..!

● గుంటూరు వాసి మరో రికార్డు ● జర్మనీలో జూనియర్ వరల్డ్ కప్ పోటీల్లో కాంస్యం ● గతేడాది కూడా ఐదు పతకాలతో సత్తా..

గుంటూరు, మే 24(ఆంధ్రజ్యోతి): ప్రముఖ షూటింగ్ క్రీడాకారుడు.. గుంటూరు నగరానికి చెందిన నేలవల్లి ముఖేష్ మరో ప్రపంచ రికార్డు సాధించాడు. జర్మనీలో శనివారం జరిగిన వరల్డ్ కప్ పోటీల్లో కాంస్య పతకాన్ని సాధించి.. జిల్లా ప్రతిష్ఠను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారు. జర్మనీలోని శూల్‌లో జరుగుతున్న ఈ ప్రపంచకప్ పోటీల్లో ముఖేష్ 25 మీటర్ల రాపిడ్ ఫెయిర్ పిస్టల్ విభాగంలో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించాడు. రిలేలో 600 కు 573 పాయింట్లతో 6వ స్థానంలో నిలిచాడు. ఫైనల్ పోరులో ఫ్రాన్స్‌కు చెందిన చినోర్స్ థామస్ క్లిమెంట్ బంగారు పతకం గెలవగా, పోలాండ్‌కు చెందిన కోపీవోద విక్టర్ లోకస్జ్ రజతం గెలిచాడు. మూడో స్థానంలో నిలిచిన ముఖేష్ కు కాంస్య పతకం లభించింది.

గతేడాది పెరూలో..

గతేడాది నవంబరులో పెరు దేశంలోని లిమా లో జరిగిన ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన ముఖేష్ రికార్డు స్థాయిలో 5 స్వర్ణాలు, రెండు కాంస్య పతకాలు గెలిచాడు. నాలుగేళ్లుగా జాతీయ స్థాయిలో ముఖేష్ 50కి పైగా పతకాలు సాధించాడు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ లో 2019 నుంచి గతేడాది వరకు వరుసగా ఆంధ్ర రాష్ట్రానికి బంగారు, వెండి, కాంస్య పతకాలను అందించాడు. ఈ ఏడాది యూనివర్సిటీ గేమ్స్‌లో కేఎల్ యూనివర్సిటీ నుంచి ప్రాతినిధ్యం వహించిన ముఖేష్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో రజతం, 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ విభాగంలో కాంస్య పతకం గెలిచాడు. ఆగస్టులో కజకిస్తాన్‌లో జరగనున్న ఏషియన్ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో కూడా ముఖేష్ భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్నాడు. అలాగే జాతీయ స్థాయిలో 2022లో భోపాల్‌లో జరిగిన నేషనల్ రైఫిల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ విభాగంలో స్వర్ణ పతకం సాధించి, కొత్త జాతీయ రికార్డు నెలకొల్పాడు.

గురువు శిక్షణ.. తల్లిదండ్రుల ప్రోత్సాహం

గుంటూరులోని ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్‌లో ముఖేష్ శిక్షణ పొంది.. అక్కడ చీఫ్ కోచ్ ఎన్ సుబ్రమణ్యేశ్వరరావు మార్గదర్శకత్వంలో తన ప్రతిభకు మరింత పదును పెట్టాడు. ముఖేష్ తండ్రి శ్రీనివాస్ గుంటూరులో న్యాయవాదిగా పేరొందారు. తల్లి మాధవి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. ముఖేష్ ప్రస్తుతం కేఎల్ యూనివర్సిటీలో బీటెక్ మూడో సంవత్సరం చదవుతున్నాడు.

ఆధిపత్య పోరులో.. జంట హత్యలు

(5వ పేజీ తరువాయి)



హత్యకు ఉపయోగించిన స్కార్పియో

వచ్చారు. హతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో స్వల్ప వివాదాలను ఆసరాగా తీసుకుని పిన్నెల్లి సోదరులు రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని ఆరోపించారు. వివిధ మండలాల్లో వైసీపీ శ్రేణులను రెచ్చగొట్టి కవ్వింపు చర్యలకు పాల్పడేటట్లు చేస్తున్నారన్నారు. గ్రామాలు అభివృద్ధి పరచాలని నేను ప్రయత్నిస్తుంటే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డిలు హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. జంట హత్యల్లో కూడా వారి హస్తం ఉందని, దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. పోలింగ్ ముందు, పోలింగ్ తర్వాత అల్లర్లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో పోలీసు వ్యవస్థ విఫలమైందని, అందువల్లే సంఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆరోపించారు. మా పార్టీ కార్యకర్తలను మందలిస్తున్నానని, ప్రతిపక్షం వారు రెచ్చగొడుతున్నారన్నారు. మాచర్ల నియోజకవర్గంలో పోలీసు వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలన్నారు.



ప్రత్యక్ష సాక్షి ఆంజనేయులును విచారిస్తున్న ఎస్‌ఐ మహ్మద్‌షఫి

స్వగ్రామానికి రోడ్డు ప్రమాద మృతదేహాలు

బాపట్ల, గిద్దలూరు, మే24 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం జిల్లా కొమరవోలు గ్రామంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో బాపట్ల మండలం స్టూవర్టుపురం గ్రామానికి చెందిన ఆరుగురు దుర్మరణం చెందారు. గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారులు పోస్టుమార్టం పూర్తి చేసి, మృతదేహాలను పోలీసులు బంధువులకు అప్పజెప్పారు. 3 అంబులెన్స్‌లలో మృతదేహాలను స్వగ్రామం తీసుకుని వచ్చారు. మార్కాపురం డీఎస్పీ యూ.నాగరాజు, రూరల్ సీఐ రామకోటయ్య, కొమరోలు ఎస్సై నాగరాజు పర్యవేక్షించారు. స్టూవర్టుపురం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. నాలుగు కుటుంబాలకు చెందిన ఆరుగురు మృతి చెందడంతో గ్రామమంతా శోక సంద్రమైంది. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మృతదేహాలను సందర్శించి, నివాళులర్పించారు.

కారు ఢీకొని ఒకరు మృతి

నరసరావుపేట రూరల్, మే 24 (ఆంధ్రజ్యోతి): కర్నూలు - గుంటూరు ప్రధాన రహదారి పై నరసరావుపేట - జొన్నలగడ్డ గ్రామాల మధ్యలో శుక్రవారం రాత్రి ఆటోను కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో నరసరావుపేట పట్టణంలోని క్రిస్టియన్‌పాలేనికి చెందిన గోళ్లమూడి దయాకర్ (52) తీవ్రంగా గాయపడి అక్కడి కక్కడే మృతి చెందాడు. రూరల్ పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతిడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్‌ఐ కిషోర్ తెలిపారు.

వేగం.. ప్రమాదం

(5వ పేజీ తరువాయి)

చేసుకోవచ్చు. అత్యంత అప్రమత్తంగా నియమాలకు అనుగుణంగా ఉండాల్సిన ప్రయాణం కొద్దిపాటి నిర్లక్ష్యంతో విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఒకరి నిర్లక్ష్యం అన్నెం, పున్నెం ఎరుగని ఇతరుల ప్రాణాలు పోవడానికి కారణమవుతుంది. ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయేవారు కొందరైతే అవయువాలు కోల్పోయి విగత జీవులుగా మారుతున్న వారు ఎందరో ఉంటున్నారు. రోడ్డు ప్రమాదాలపై ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన వాహనదారుల తీరులో మార్పు కనబడటం లేదు. గత కొంత కాలంగా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా పెరిగాయి. మృతుల్లో ఎక్కువ మంది యువకులే ఉండటం మరింత ఆందోళన కల్గించే విషయం. ఏటా రోడ్డు ప్రమాదాల బారిన పడి మృతుల సంఖ్య పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. దీనికి తోడు ఏడాదిలో 3 శాతం ప్రమాదాలు తగ్గించాలని పెట్టుకున్న లక్ష్యాలు ప్రణాళికలకు మాత్రమే పరిమితమయ్యాయి.

అర్బన్‌లోనే అత్యధికం

రోడ్డు ప్రమాదాల, మృతుల విషయంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో నమోదైన గణాంకాలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. మృతుల్లో మూడో వంతు అర్బన్ పరిధిలో ఉంటున్నాయి. సిబ్బంది పరంగా కొరత లేనప్పటికి ఈ స్థాయిలో ప్రమాదాలు జరగడం అంతు చిక్కని ప్రశ్నగా మారింది. ప్రధానంగా గుంటూరు నగరం, ఇతర ప్రధాన పట్టణాల్లో యువత బైక్ రేసింగ్‌లు ఎక్కువ అవుతున్నా వాటిపై నిఘా కొరవడిందని.. అందువల్లే ప్రమాదాలు, మరణాలు ఎక్కువ జరుగుతున్నాయని తెలుస్తోంది. కళాశాలలు అధికంగా ఉండటం వల్లే యువత బైక్ ప్రమాదాల బారిన పడుతున్నారని అధికారులు చెబుతున్నా నివారణ చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నామమాత్రపు తనిఖీలు, కొద్దిపాటి జరిమానాలు, తూతుమంత్రపు కౌన్సిలింగ్ వంటి చర్యలతో ఫలితాలు లేవని రుజువు అవుతున్నా అధికారుల్లో చలనం ఉండటంలేదు.

మనకేందుకులే అనే ధోరణి

ప్రమాదం జరిగినప్పుడు చూసిన వ్యక్తులు సమాచారం ఇవ్వడానికి ముందుకు రాకపోవడం కూడా మృతుల సంఖ్య పెరగడానికి మరో కారణం. ప్రమాదం జరిగిన తొలిగంటలో సమాచారం ఇస్తే 70 శాతం వరకు ప్రాణాలను కాపాడవచ్చు. దీనిని గోల్డెన్ అవర్ అని అంటారు. అయితే ప్రమాద సమాచారం ఇస్తే చట్టపరంగా ఏమైనా ఇబ్బందులు వస్తాయనే భయం, మనకేందుకులే అనే ధోరణి పలువురిలో ఇప్పటికీ ఉంది. ప్రమాద సమాచారం ఇచ్చిన వారికి రూ.5 వేలు నజరానా, ప్రశంసాపత్రం, చట్టప్రకారం ఇబ్బందులు లేకుండా చూడటం వంటి నియమాలు అందుబాటులోకి వచ్చినా ఎవరూ ముందుకు రావడం లేదు.

క్షతగాత్రుల వేదన చూసి మార్పు

రోడ్డు ప్రమాదంలో సభ్యుడిని కోల్పోయి ఆ కుటుంబం ఎంత మానసిక వేదనకు గురవుతుందనే విషయంపై జర్మనీలో విద్యార్థులను ఆయా కుటుంబాల వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. విద్యార్థులు, యువతకు ట్రాఫిక్ రూల్స్ నేర్పడంతో పాటు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రమాదాలను నివారించవచ్చనేది వారి నమ్మకం. ఈ విధానం ద్వారా జర్మనీలో కొంత మేరకు ఫలితాలు సాధించారు.

తనిఖీలు ముమ్మరం చేస్తాం



ప్రమాదాలు, మృతులు పెరగడం ఆందోళన కలిగించే విషయం. ఇకపై తనిఖీలు ముమ్మరం చేస్తాం. ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ తనిఖీలు చేపడతాం. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చర్యలు తప్పవు. ఈ ఏడాదిలో ప్రమాదాల గణంకాలు తక్కువ నమోదుకు కృషి చేస్తాం.

- కే సీతారామిరెడ్డి, గుంటూరు జిల్లా ఉప రవాణ కమిషనర్

తల్లిదండ్రుల భాగస్వామ్యం ముఖ్యం



మైనర్లకు వాహనాలు ఇచ్చే విషయంలో తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరించాలి. ముఖ్యంగా ఎక్కువ సీసీ సామర్థ్యం ఉన్న బైక్‌లు, కార్లు వారికి అందుబాటులో ఉంచకూడదు. తల్లిదండ్రుల భాగస్వామ్యం లేనిదే వీటి నివారణ పూర్తి స్థాయిలో సాధ్యం కాదు. ట్రాఫిక్ నియమాలను కఠినంగా అమలు చేయాలి.

- కేఎస్ లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్సీ

రూ. 1.97 కోట్ల సిగరెట్లు సీజ్

● ఏపీ జీఎస్టీ, విజిలెన్స్ మూకుమ్మడి దాడులు

● అనుమతి లేని సిగరెట్లు, డిష్‌వాష్ సబ్బులు స్వాధీనం

గుంటూరు సిటీ, మే 24(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరంలో భారీ మోతాదులో అనుమతి లేని సిగరెట్‌లు, డిష్‌వాష్ సబ్బులను ఏపీ జీఎస్టీ అధికారులు విజిలెన్స్‌తో సమన్వయంతో సీజ్ చేశారు. బుడంపాడు సమీపంలోని అన్నపూర్ణ కమర్షియల్ కాంప్లెక్స్‌లో షాప్ నంబర్ 33 లో బిహార్‌లోని పాట్నా నుంచి అక్రమంగా లారీలో తీసుకువచ్చి దిగుమతి చేసుకుంటున్న సిగరెట్‌లను రెండు శాఖల అధికారులు పట్టుకొన్నారు. వాటిని పరిశీలించగా ఏ విధమైన అనుమతి లేకుండానే రవాణ చేసి తీసుకొచ్చినట్లు గుర్తించారు. జీటీపీఎల్ స్టైప్, విమల్ బ్రాండ్ పేరుతో ఈ సిగరెట్లు ఉన్నాయి. మొత్తం 206 బేల్స్‌లో ప్యాకింగ్ చేసి తీసుకొచ్చారు. ఒక్కో బేల్‌లో రెండు కార్టన్స్ ఉండగా.. ఒక్కో కార్టన్‌లో 60 బాక్సులున్నాయి. అనుమతి లేకుండా రవాణ కాబడిన వాటి విలువ రూ. 1,97,76,000 గా లెక్కించారు. అలానే జంక్ బ్రాండ్ పేరుతో డిష్‌వాష్ సబ్బులు 265 కార్టన్లను దిగుమతి చేశారు. ఒక్కో కార్టన్‌లో 12 సబ్బులుండగా వాటిపై ఎంఆర్‌పీ రూ.55గా ఉంది. వీటి విలువ రూ. 1,74, 900గా లెక్కించారు. వీటి ఇన్‌వాయిస్, ఈవే బిల్లు ఈ నెల 17న జనరేట్ చేశారు. గౌడీయమటం రోడ్డులో చిరునామాతో ఇన్‌వాయిస్ జనరేట్ చేసి బుడంపాడు బైపాసు రోడ్డులోని అన్నపూర్ణ కమర్షియల్ కాంప్లెక్స్‌లో దిగుమతి చేశారు. ఈ మొత్తం స్టాక్ బిహార్ నుంచి సుభాష్ అనే వ్యక్తి గుంటూరు నగరానికి చెందిన సూర వెంకటేశ్వరరావు అలియాస్ వెంకట్ అనే వ్యక్తికి సరఫరా చేస్తున్నట్లుగా నిర్ధారణ అయ్యిందని విజిలెన్స్ సీఐ కొమ్మాలపాటి చంద్రశేఖర్ పేర్కొన్నారు. సీజ్ చేసిన సిగరెట్లు, సబ్బులను పౌరసరఫరాల శాఖ గుంటూరు తూర్పు డిప్యూటీ తహసీల్దార్ బి.భాస్కర్‌కు అందజేశారు. ఏపీ జీఎస్టీ, సీవోటీపీఏ 2003 చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసు వివరాలను రాష్ట్ర పన్నుల చీఫ్ కమిషనర్ అహ్మద్‌బాబుకు ఇక్కడి ఏపీజీఎస్టీ అధికారులు నివేదించారు.

కిమ్స్‌లో మెకానిల్ థ్రాంబెక్టమీ సర్జరీలు

● పక్షవాత రోగులకు మెరుగైన వైద్యచికిత్సలు



మాట్లాడుతున్న వైద్యులు ప్రదీప్‌రెడ్డి, వివేక్, లక్ష్మణ్

గుంటూరు మెడికల్, మే 24 (ఆంధ్రజ్యోతి): తీవ్రమైన పక్షవాత రోగులకు కిమ్స్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక వైద్యచికిత్సలైన మెకానికల్ థ్రాంబెక్టమీ ప్రొసీజర్‌ను అందుబాట్లోకి తెచ్చినట్లు న్యూరో సర్జన్ డాక్టర్ చిట్టెం లక్ష్మణ్‌రావు తెలిపారు. శనివారం మంగళదాస్ నగర్‌లోని కిమ్స్ హాస్పిటల్స్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో న్యూరాలజిస్ట్ డాక్టర్ ప్రదీప్‌రెడ్డి, న్యూరో ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ వివేక్ లంకాతో కలసి ఆయన మాటాడారు. పక్షవాతానికి గురైన మొదటి నాలుగు గంటల్లో రోగులకు ఈ చికిత్స అందించడం ద్వారా ప్రాణహాని నుంచి కాపాడటంతో పాటు సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయవచ్చని డాక్టర్ లక్ష్మణరావు తెలిపారు. రోగి మెదడులో రక్తం గడ్డ కట్టడం వల్ల ఇస్కీమిక్ స్ట్రోక్ సంభవిస్తుందని, యాంజియోగ్రామ్ ద్వారా సూక్ష్మమైన కెథెడర్ అనే పరికరం పంపి మెదడు రక్తనాళాలల్లో పూడికలను తొలగించడమే మెకానికల్ థ్రాంబెక్టమీ అని ఆయన తెలిపారు. గతంలో మందుల ద్వారా రక్తనాళాల్లో పూడికలను కరిగించే వారని, ఇందుకు కొంత సమయం పట్టేదని ఆయన వివరించారు. , దీని వల్ల రోగులు కోలుకునేందుకు కొంత సమయం పట్టడంతో పాటు శారీరక వైకల్యం ఏర్పడే ప్రమాదం ఉండేదన్నారు. అత్యాధునిక మెకానికల్ థ్రాంబెక్టమీతో మెదడు రక్తనాళాల్లో పూడికలు వెంటనే తొలగించడం వల్ల రక్తసరఫరా పునరుద్ధరిస్తామని, ఫలితంగా రోగులు వేగంగా కోలుకుంటారని ఆయన వెల్లడించారు. ఈ నెల 19వ తేదీన నర్సరావుపేటకు చెందిన ఆటోడ్రైవర్ (45) ఇస్కీమిక్ పక్షవాతం బారిన పడగా, కిమ్స్ హాస్పిటల్స్‌లో ఎక్యూట్ న్యూరలాజికల్ ఎమర్జెన్సీ వైద్య బృందం అతడికి థ్రాంబెక్టమీ చికిత్సలు అందించినట్లు న్యూరో సర్జన్ డాక్టర్ లక్ష్మణరావు తెలిపారు. వారం రోజుల్లోనే బాధితుడు పూర్తిగా కోలుకున్నట్లు చెప్పారు.

సాగర్ సమాచారం

విజయపురిసౌత్, మే 24 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం శనివారం నాటికి 512.50 అడుగులు ఉంది. ఇది 135.95 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 5598 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ 900 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 6498 క్యూసెక్కుల నీరు దిగువకు చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.10 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	125, 134, 145
చికెన్ విత్ స్కిన్(కిలో)	236.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	246.00

ఆంధ్రజ్యోతి ANDHRAJYOTHY సండే క్లాసిఫైడ్స్ SUNDAY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➡ గుంటూరు సిటీలోని ప్రముఖ విద్యాసంస్థల నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సెక్యూరిటీ గార్డ్ మెంటనే కావలెను. అర్హత : 10th, డ్యూటీ 12 గంటలు భోజన వసతి కలదు. గుంటూరు సిటీలోని వారికి ప్రాధాన్యత సంప్ర: 9989893331, 9951345285. RK-2244

➡ KRISHNAVENI DEGREE COLLEGE (A), NARASARAOPET, FACULTY RECRUITMENT, Applications are invited for the Lecturer posts for English, Sanskrit, Commerce, Arthematic and Reasoning. Interested and Eligible candidates may send your resume to kvdc2005@gmail.com For more Details: 9609783384 & 9885388849, Principal AJG-239013

➡ లేడీ టెలికాలర్స్ కావలెను : Salary: 10-20K + Incentives, Contact : Star Associates, Sattenapalli, Ph No: 77803 20276, Interview Date : 29/05/25. AJG-239055

➡ ప్లాంటేషన్, హార్టికల్చర్ కొరకు పెదకాకాని నందు తోటపనిలో పూర్తి అవగాహన మరియు అనుభవం కలిగిన ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. ప్లాంటేషన్లో వివిధ అంశాల పర్యవేక్షించడం, నిర్వహించడం కొరకు క్షేత్ర శిక్షణ ఉన్న ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. అనుభవాన్ని బట్టి జీతం : సెల్: 88863 44113 AJG-238761

➡ గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు 20 సంవత్సరాల లోపు వయస్సు గల ఆఫీస్ బాయ్, 30 సంవత్సరాల లోపు వయస్సు గల కార్ డ్రైవర్, మరియు 25 సంవత్సరాల లోపు వయస్సు గల పనిమనిషి కావలెను. సంప్ర: 9703777458 AJG-238760

➡ KANNA SCHOOLS REQUIRE ❖ Qualified Teachers to teach Lower/ Higher Classes ❖ Experienced I.I.T/ Computer Faculty ❖ Office Assistants/ Campus incharge (Female) ❖ Fluency in English is essential ❖ Salary Negotiable ❖ Send Resume to the whatsapp of 9440644248 KA-206

➡ WANTED TEACHERS: Qul. Graduate /PG with B.Ed (EM), Sub: Phy, Eng, Social. WANTED DTP operator. Typing Tel, Hin, Eng, Exp: Page maker & Photoshop, Maxmuller Global Education: GUNTUR. Cont: 94416 60216. AJG-239168

➡ గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన యువతీ / యువకులు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతము + కమీషన్. టెన్త్ టు డిగ్రీ. ఫోన్: 9440271577 RK - 2251

➡ కొటక్ బ్యాంక్ అనుబంధ సంస్థలో పని చేయుటకు Rtd, VRS, NRI, హౌస్ వైఫ్స్, బిజినెస్ పర్సన్స్ కావలెను. మెడికల్ బెనిఫిట్స్ & శాలరీ, సంప్ర: 70134 81406. AAA-10010

➡ Amaravati Public School, Main Road, Sattenapalli, Wanted Qualified Teachers : for the state Syllabus, Primary & High School Classes (for all Subjects) fluency in Spoken & Written English is Mandatary. Contact : 9440350904, 7661980555, amaravatipublicshoolsap@gmail.com AJG-239053

➡ ఇన్సూరెన్స్ ఏజంట్స్ & మార్కెటింగ్ వారికి జీతం + ఇన్సెంటివ్స్ కలవు. క్రొత్త యూనిట్‌లో డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా కావలెను. బ్యాంక్ అనుబంధ సంస్థలో వ:25-60 సం.లు. ✆ 90524 70111 AJB-75

➡ టీచర్స్ కావలెను. తెనాలిలో ప్రముఖ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు అన్ని సబ్జెక్టులలో బోధించుటకు LKG to 10th క్లాస్ వరకు టీచర్స్ కావలెను. సెల్ : 6281112715 AJG-210646

తెనాలిలో అతి తక్కువ ధరకే CRDA ప్లాట్లు

తెనాలి 10KM పరిధిలో మరియు పరిసర ప్రాంతాలలో ఎక్కడ లేని విధంగా తక్కువ ధరకే CRDA వారి అప్రూవల్ పొందిన ప్లాట్లు కలవు. (13 వెంచర్లు దిగ్విజయంగా పూర్తి చేసిన **ఆంజనేయ హౌసింగ్ ఎస్టేట్** (ప్రై॥లి॥) వారి మారుతి డెల్టా సిటీ వెంచర్ నందు 150, 167, 200, 250 చ॥గ॥లో లభ్యం.

సంప్రదించండి : **99859 65201 9032 33 1199**

➡ WANTED - MEL ఆఫీసర్, MARI బెటర్ కాటన్ (ప్రాజెక్టుకు PG in Comp. Science, 2ఏళ్ల అనుభవం (డేటా మేనేజ్‌మెంట్) కావలెను. గుంటూరు. జీతం రూ.30,000–35000 + F.T.A. Apply before 1st June 2025. jobs@mari-india.org AJH-16007

➡ గుంటూరు, చంద్రమౌళీనగర్‌లోని ఇంటర్నేషనల్ కొరియర్ ఆఫీసు నందు పనిచేయుటకు ప్యాకింగ్ బాయ్స్ కావలెను. వయస్సు : 35 సం. లోపు. అనుభవం గల వారికి ప్రాధాన్యత. అర్హత : 10th / ఇంటర్. సెల్ : 77992 56644 AJB-235012

టీచర్స్, PRO లు కావలెను

➡ తెనాలి మారీస్‌పేట శ్రీ రాఘవేంద్ర విద్యానికేతన్ హైస్కూల్‌లో నర్సరీ, LKG నుండి 5th క్లాస్ వరకు & 6th నుండి 10th వరకు అన్ని సబ్జెక్టులలో బోధించుటకు టీచర్లు కావలెను. స్కూల్ ప్రమోషన్ కొరకు PROs కావలెను. సెల్ : 9441641693, 9985333932 AJG-210642

అమ్మకము

బిల్డింగ్ అమ్మబడును

➡ తెనాలి నాజరుపేట మల్లెల వారి వీధిలో డి.నెం. 1-12-7 లో పాత బిల్డింగ్ 226-Y అమ్మబడును. సంప్రదించండి : RAO-9652348050 AJG-210441

ఇల్లు అమ్మకము

➡ 30X55, 184 గజములు, ఉత్తరం ఫేస్, 2 బిల్డింగ్‌లు కలిగిన స్థలం, అమ్మకానికి కలదు. (హాస్పిటల్, స్కూల్, హాస్టల్‌కి అనుకూలం) ప్రస్తుతం 5 కాపురాలు నివాసం ఉన్నారు. గుంటూరు, కొత్తపేట శివాలయం ఎదురు వీధి, 12-14-7, రాఘవేంద్ర హాస్పిటల్ దగ్గర, సంప్ర: 99855 11611. AJG-210745

రియల్ ఎస్టేట్

➡ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర: జనసైన్య ప్లాట్లు మా ప్రత్యేకత. Ph: 73823 96677. SAAA-911

➡ ప్రతి నెలా రెంటల్ ఇన్‌కమ్ వచ్చే విధంగా తిరుపతిలో సర్వీసు అపార్ట్‌మెంట్స్ డిజైన్ చేయబడినవి. సంప్రదించండి సెల్ నెం. 99088 22077 AJG-239169

అద్దెకు

➡ గుంటూరు, అరండల్‌పేట, 4వలైను, మెయిన్ రోడ్డు, తూర్పు ఫేసింగ్ 700 Sft కలిగిన షాపు అద్దెకు ఇవ్వబడును. అరండల్‌పేట 4/4 శివాలయం సెంటర్, ఫోన్ : 9059999222 RK - 2250

FLAT FOR SALE

➡ గుంటూరు, ఇన్నర్ రింగ్ రోడ్డు- అగతవరప్పాడు రోడ్డు, భాష్యం రామసేతు క్యాంపస్ దగ్గర SSS స్వగృహ అపార్ట్‌మెంట్‌లోని కొత్త 3BHK ఫ్లాట్ నెం. 504 (1525చ.అ.లు) అమ్మబడునకు కలదు. సెల్ : 9440644248 KA-205

➡ తెనాలి పాండురంగపేట, ఘంటావారి వీధిలో కళ్యం రెసిడెన్సి నందు 3BHK డీలక్స్ ఫ్లాట్లు అమ్ముటునకు కలవు. సంప్ర: 8886209575, 9440924300 AJG-210644

PLOT FOR SALE

➡ చ.గ. కేవలం రూ.5 వేలు మాత్రమే. శ్రీజనమిత్ర ఎస్టేట్స్ వారి రాజధాని ఔటర్ రింగ్ రోడ్డుకు అతి సమీపంలో జలాల్‌పురం పంచాయతీ పరిధిలో ఓపెన్ ప్లాట్స్ అమ్మబడునకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. రైట్ టైమ్ ! బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ సంప్ర:98482 52795. NAM-36

బిల్డింగ్ డిమాలిష్

➡ పాత బిల్డింగ్స్, పెంకుటిళ్ళు, రేకుల షెడ్లు, పగలకొట్టబడును మరియు పాత కలప, ఐరన్ రేకులు, సిమెంట్ రేకులు కొనబడును. ఫోన్ : 9849481424, 80746 77449. AJG-238959

స్థలం అమ్మకము

➡ పొన్నూరు (అర్బన్) లో GBC రోడ్డు దగ్గర పెట్టుబడికి అనువైన 2 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకము. సంప్రదించండి : 8977636893 MA-241

లీకేజీ సమస్యలా?

➡ బాత్ రూమ్ లీకేజ్ గోడలపై చెమ్మ, స్లాబ్ లీక్, స్లాబ్ క్రాక్, వాటర్ ట్యాంక్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజీపైనైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్ర: 9642458892 AJG-239156

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

చెదల నివారణ

➡ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5 సం॥ గ్యారంటీ. AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నం బజారు, గుంటూరు. ఫోన్ : 8978672824, 9848131213 AA-912

బోర్ వెల్స్

➡ విజయ బోర్ వెల్స్ : 4-1/2, 6-1/2; 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర: 98662 22717, 98481 83887. AAA-10209

EDUCATION

➡ నర్సింగ్ (Girls), MLT, వెటర్నరీ, అగ్రికల్చర్, ఫిజియోథెరపీ కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. బాల బాలికలు హాస్టల్ వసతి కలదు. M.S.M. College, Guntur. 73867 06839, 77804 94333 RK-2239

SPOKEN HINDI

➡ Learn Online / Offline Spoken Hindi / English, French & German within 30 Days. 100% Guarantee for all Ages. Free Demo. Cont : 98495 42456. AJB-102

పోయినవి

➡ గుంటూరు సిటీ ,పట్టాభిపురం, సత్యనారాయణ పురం 4వ లైన్ కాపురస్థులు (లేటు) గోవిందు వెంకటేశ్వర్లు గారి కుమారుడు గోవిందు రామారావు అను నేను డి.22-04-2025 వ తేదీన నా ఇంటి వద్ద నుండి పట్టాభిపురం సెంటర్ కు జిరాక్స్ కొరకు వెళ్ళు చుండగా నా తండ్రి గోవిందు వెంకటేశ్వర్లు గారి పేరిటకు శ్రీ పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన విక్రయ దస్తావేజు నెంబర్: 648/1991 గల ఒరిజినల్ దస్తావేజు పోయినది.దీని కోసం ఎంత వెతికిన కనపడలేదు. దొరికినవారు దయచేసి సంప్రదించండి : 92905 63347 AJG-238992

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ల	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	98852 71281
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	91103 23914
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు
ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి: 99854 11225 | 99854 01330
99854 01690 | 99854 77867

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాచర్ల రూరల్, మే 24 (ఆంధ్రజ్యోతి): మాచర్ల సబ్ డివిజన్ పరిధిలోని రాయవరం, కంభంపాడు గ్రామాల పరిధిలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈఈ రామయ్య తెలిపారు. 33కేవీ రాయవరం ఫీడర్‌లో ఇంటర్మీడియట్ పోల్స్ వర్క్ ఉన్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగి స్తున్నట్లు చెప్పారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

రైల్లో పోగొట్టుకున్న బ్యాగ్ అందజేత



పోగొట్టుకున్న బ్యాగ్‌ను ప్రయాణికురాలికి అందజేస్తున్న కానిస్టేబుల్ రామరాజు

దాచేపల్లి, మే 24(ఆంధ్రజ్యోతి): జన్మభూమి సూపర్ ఫాస్ట్ రైలులో బ్యాగు మరిచిపోయి నడికుడి స్టేషన్‌లో దిగిన మహిళా ప్రయాణికురాలికి దానిని శనివారం తిరిగి అందజేశారు. తెలంగాణలోని సూర్యాపేటలో ఉన్న నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న సోన్యా వర్గని ఈ నెల 23న విశాఖపట్నం నుంచి వస్తూ.. నడికుడి రైల్వేస్టేషన్‌లో దిగింది. తన బ్యాగ్‌ను రైలులోనే మరిచిపోయినట్లు గ్రహించి, అక్కడే ఉన్న రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చింది. కానిస్టేబుల్ రామరాజు మిర్యాలగూడ ఆర్‌పీఎఫ్ పోలీసులకు సమాచారం ఇచ్చి.. ట్రాలీబ్యాగ్‌ను స్టేషన్‌కు తెప్పించి బాధితురాలికి అందజేశారు. బ్యాగ్‌లో విలువైన సర్టిఫికెట్లు, ఇతర వస్తువులు ఉన్నాయని, రైల్వే పోలీసులు తక్షణ స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు.

రేషన్ డీలర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా గల్లా



రేషన్ డీలర్ల అసోసియేషన్ సభ్యులు

మాచవరం, మే 24(ఆంధ్రజ్యోతి): మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా వేమవరం గ్రామానికి చెందిన గల్లా నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం వద్ద మండల డీలర్ల అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. పిన్నెల్లి గ్రామానికి చెందిన జక్కుల అంజిరావు ఉపాధ్యక్షుడిగా, మోర్జంపాడు గ్రామానికి చెందిన కొప్పరావూరి మల్లికార్జునరావును సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ సహకరించిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు, మండల కూటమి నాయకులకు, అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు

మాచవరం, మే 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆవుల జువ్వి శివారు ఆంజనేయ స్వామి జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. మహా అన్నదానం, గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపి వేయాలి

దాచేపల్లి, మే 24 (ఆంధ్రజ్యోతి): సీపీఐ(మావోయిస్టు) ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు మరో 27 మంది సామాజిక హత్యలకు ఖండించాలని, ఆపరేషన్ కగార్‌తో జరుగుతున్న మారణ హోమంపై సుప్రీం కోర్టులో న్యాయమూర్తుల చేత విచారణ జరిపించాలని గుంటూరు జిల్లా రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్ సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ముత్యం సాంబశివరావు, జక్కుల రమేష్‌లు సంయుక్తంగా శనివారం కోరారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి, శాంతి చర్చల కమిటీ సభ్యుల మధ్యవర్తిత్వంలో కేంద్రం వెంటనే మావోయిస్టులు, ఆదివాసీల హత్యలను శాంతి చర్చలకు రావాలని పేర్కొన్నారు.

తంగెడ గ్రామస్తుడికి డాక్టరేట్



పోతుల నాగరాజు

దాచేపల్లి, మే 24 (ఆంధ్రజ్యోతి): పల్లెల్లో దళితుల సమస్యలు, ఉన్నత విద్యపై పీహెచ్‌డీ చేసిన మండలంలోని తంగెడ గ్రామానికి చెందిన పోతుల నాగరాజు డాక్టరేట్ అందుకున్నారు. శనివారం రాయలసీమ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. నాగరాజు ప్రస్తుతం అసోసియేట్ ప్రొఫెసర్‌గా గుంటూరులో పని చేస్తున్నారు.

చలో విజయవాడను జయప్రదం చేయాలి

రాజుపాలెం, మే24(ఆంధ్రజ్యోతి): జూన్ 5న విజయవాడలో జరిగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర సంఘ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్రోసూరు తాలూకా యూనిట్ అధ్యక్షుడు శిఖా శాంసన్ కోరారు. శనివారం ఆయన మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లోని ప్రభుత్వ ఉద్యోగ సంఘ సభ్యులను కలిసి చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఏపీజీఈ ఉద్యోగులు బసవకుమారి, పీవీజీఏ ప్రసాదరావు, వీఆర్వో ఉద్యోగులు ఉన్నారు.

మాదిపాడులో రీసర్వే ప్రారంభం

అచ్చంపేట, మే 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మాదిపాడు గ్రామంలో శనివారం 2,060 ఎకరాల్లో భూముల రీసర్వేని ప్రారంభించారు. దేవదాయ, పొరంబోకు, ఈనాం భూములు, పట్టా భూములు ఉన్నట్లు సర్వేయర్ గోపీనాథ్ తెలిపారు. సర్వే పనులు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. సర్వేయర్ వినోద్, శివాజీ పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

దుర్గి, మే 24 (ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని గ్రంథాలయాధికారి పఠాయిద్ర వేణుగోపి అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్థులతో క్యారమ్‌బోర్డు, కుర్చీలాట, ఖోఖో వంటి ఆటలను ఆడించారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

మాచర్లటౌన్, మే 24 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కృష్ణవేణి, ఎస్‌వీఆర్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌కు చెందిన శ్రీదరియం ఆయుర్వేద్ ఐ క్లినిక్, పంచకర్మ సెంటర్ ప్రైవేటు లిమిటెడ్ సహకారంతో ఉచిత కంటి, ఇతర సమస్యల వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కళాశాలల ప్రిన్సిపాల్ యనమదల వెంకట్రామయ్య తెలిపారు. బస్టాండ్ సెంటర్‌లోని ఎస్‌వీఆర్ డిగ్రీ కళాశాలలో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరం జరుగుతుందని చెప్పారు. వివరాలకు 70340 20977, 703402 0877లను సంప్రదించాలన్నారు.

నిరుపయోగంగా సచివాలయ భవనాలు



నిర్మాణ దశలో నిలిచిపోయిన ఆత్మకూరు సచివాలయం

దుర్గి, మే 24 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో సచివాలయాలు నిర్మాణ దశలోనే నిలిచిపోతున్నాయి. ప్రభుత్వ నిధులు రూ.కోట్లు వెచ్చించిన భవనాలు నిరుపయోగంగా మారాయి. ఒక్కో సచివాలయానికి సుమారు రూ.45లక్షలు ఖర్చు చేసినా.. అవి ప్రతిపలించలేదు.

నిరుపయోగంగా..

దుర్గి మండల పరిధిలో 14 గ్రామ పంచాయతీలకు (శివారులను కలిపి) గాను గత వైసీపీ ప్రభుత్వం 11 సచివాలయాలను నిర్మించతలపెట్టింది. అడిగొప్పల పంచాయతీలో 2, ఆత్మకూరులో 1 (మహబూబ్‌నగర్), ఓబులేశునిపల్లెలో 1 (రాజానగర్, గజాపురం, ఎంగిలిగుండెం, నిదానంపాడు), ధర్మవరంలో 1 (దారివేముల, శ్యామరాజపురం), దుర్గిలో 2 (జంగమహేశ్వరపాడు), కోలగుట్లలో 1 (మించాలపాడు, కాకిరాల, లక్ష్మీపురం), కందరగుంటలో 1 (మంగాపురంతండా, నెహ్రూనగర్‌తండా), ముటుకూరులో 1 (చంద్రకుంటతండా), పోలేపల్లిలో 1 (తేరాల) చొప్పున సచివాలయాల నిర్మాణాలకు వైసీపీ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టింది. అడిగొప్పుల-2, ఆత్మకూరులో సచివాలయాల నిర్మాణ దశలో ఉన్నాయి. అడిగొప్పుల - 1, ఓబులేశునిపల్లె - 1, దర్శవరం, ముటుకూరు - 1, కోలగుట్ల - 1 సచివాలయాలు ప్రారంభమై ఉద్యోగులు విధులకు హాజరవుతున్నారు. మిగతావి ప్రారంభానికి నోచుకోలేదు. కాగా నిర్మాణదశలో ఉన్న సచివాలయాల్లో కొందరు వ్యక్తులు కిటికీలు, తలుపులు పగులకొట్టి అందులోని నిర్మాణ సామాగ్రిని ఎత్తుకెళ్లారు. కొన్ని భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయి. వాటిని పట్టించుకునే వారే కరువయ్యారు.



దుర్గిలో పగులకొట్టిన సచివాలయ కిటికీలు



ప్రారంభానికి నోచుకోని దుర్గి సచివాలయం

పార్టీలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు

● నియోజకవర్గ పరిశీలకుడు తాతా జయప్రకాష్ నారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న నియోజక వర్గ పరిశీలకుడు తాతా జయ ప్రకాష్ నారాయణ

సత్తెనపల్లి, మే 24 (ఆంధ్రజ్యోతి): పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు తాతా జయప్రకాష్ నారాయణ అన్నారు. పట్టణంలోని టీడీపీ ప్రజావేదికలో శనివారం సత్తెనపల్లి పట్టణ పార్టీ అనుబంధ కమిటీల పేర్లు నమోదు కొరకు పట్టణ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అనుబంధ కమిటీల్లో పార్టీ అభివృద్ధికి కృషిచేసిన వారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. సమావేశంలో నాయకులు ఎలినేడి రామస్వామి, చౌటా శ్రీనివాసరావు, సయ్యద్ పెద కరిముల్లా, నూర్ బాషా జానీబాషు, ఆకురాతి నాగేశ్వరరావు, పోట్ల ఆంజనేయులు, ఎల్‌ఠ, మరెళ్ల మల్లేశ్వరరావు, మన్నవ శారదాదేవి, మస్తాన్‌వలి, బోడెంపూడి రాజేశ్వరి, పోతుగుంటి రామకోటేశ్వరరావు, పత్తిపాటి హరేకృష్ణ, దివ్వెల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గొడవలు సృష్టించే వారికి ఓదార్పునిస్తున్న వైసీపీ

● 2024 ఎన్నికల్లో వీరంగం సృష్టించిన హరికృష్ణ
● విలేకరుల సమావేశంలో కూటమి నేతలు



సమావేశంలో మాట్లాడుతున్న కూటమి నేతలు

గురజాలటౌన్, మే 24 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అరాచకాలు సృష్టించి వీరంగం చేసిన వైసీపీని, వారి నేతలను రాష్ట్ర ప్రజలు ఇంటికి తరిమికొట్టినా ఇంకా సిగ్గు రావడం లేదని గురజాల కూటమి నేతలు మండిపడ్డారు. శనివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో కూటమి నేతలు విలేకరులతో మాట్లాడారు. దాచేపల్లి మండలం తంగెడకు చెందిన వైసీపీ నేత హరికృష్ణ 2024 ఎన్నికల సమయంలో తంగెడ గ్రామంలో పెట్రోల్ బాంబులతో వీరంగం సృష్టించాడన్నారు. దీంతో ఇరువురి దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయన్నారు. బాధితులకు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రూ. 1.50 లక్షల ఆర్థిక సాయం చేశారన్నారు. అంతటి అరాచకం చేసిన హరికృష్ణను అరెస్ట్ చేసి రిమాండ్ పంపితే వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు వచ్చి గురజాల సబ్‌జైల్‌లో రిమాండ్‌గా ఉన్న హరికృష్ణను ఓదార్చి మీకు మేము అండగా ఉంటాం అని చెప్పడం దురదృష్టకరమన్నారు. హరికృష్ణపై గతంలో రౌడీషీటు ఉందన్నారు. నియోజకవర్గంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. మాజీ శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి చిత్తశుద్ధి ఉంటే గత ఎన్నికలలో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానన్న మాటపై నిలబడి, రాజకీయ సన్యాసం చేసి గురజాల నియోజకవర్గాన్ని వదిలివెళ్లాలన్నారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కటికం అంకారావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, కౌన్సిలర్లు నేలపాటి కోట్లయ్య, చాగంటి శ్రీను, కొట్టే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాలికలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

● రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు పద్మావతి



మాట్లాడుతున్న కమిషన్ సభ్యురాలు పద్మావతి

దాచేపల్లి, మే 24 (ఆంధ్రజ్యోతి): బాలికలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, జీవితంలో ధైర్యంగా ఎదగాలని ఏపీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి సూచించారు. శనివారం కిశోరి బాలికల విద్య ప్రాముఖ్యత గురించి పలు అంశాలు వెల్లడించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డులను పరిశీలించారు. మునిసిపల్ కమిషనర్ అప్పారావు, ఎంపీడీవో రవికుమార్, ఆర్‌ఐ శరత్ కుమార్, సీడీపీవో అరుణ పాల్గొన్నారు.

ఆగిన రోడ్డు నిర్మాణం.. ప్రజల అవస్థలు



బయ్యవరం - ఊటుకూరు మధ్య కోతకు గురైన రోడ్డు

క్రోసూరు, మే 24 (ఆంధ్రజ్యోతి): అమరావతి నుంచి క్రోసూరు, 88తాళ్లూరు, బెల్లంకొండ మీదుగా రాజుపాలెం వరకు నిర్మాణం ప్రారంభించిన ఆర్‌అండ్‌బీ రోడ్డు మధ్యలో పనులు ఆగి పోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఐదేళ్ల కురిసిన వర్షాలకు రోడ్డుపై ఉన్న గుంటల్లో నీరు నిలిచి పోవడంతో రాకపోకలు సాగించే వారు నరక యాతన పడుతున్నారు. 2024 ఎన్నికలకు ముందు అప్పటి ప్రభుత్వం రూ.149 కోట్లు అంచనా వ్యయంతో 47 కిలో మీటర్ల ఈ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించింది. రెండు సంవత్సరాల్లో నిర్మాణం పూర్తయ్యే విధంగా పనులు ప్రారంభించినప్పటికీ ఇప్పటి వరకు 30 శాతం పనులు కూడా పూర్తి కాలేదు. పది మీటర్ల వెడల్పుతో డబుల్ రోడ్డుగా రోడ్డు నిర్మాణం చేయాలని సంకల్పించారు. పనులు మధ్యలో నిలిచిపోవటంతో రోడ్డుపై రాళ్లు తేలి.. గుంటలు పడి అధ్వానంగా తయారైంది. ఈ దారిలో రాకపోకలు సాగించాలంటే వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రహదారిలో తిరిగే ఆర్టీసీ బస్సులు కూడా గుంటల రోడ్డు పై మరమ్మతులకు గురవుతున్నాయన్న ఉద్దేశంతో అధికారులు సర్వీసులను తగ్గించారు. ఇంతకుముందు గుంటూరు నుంచి అమరావతి మీదుగా క్రోసూరు వచ్చే బస్సు గుంతల మార్గంలో బ్యాటరీ కాలిపోయి ఇంజన్‌లో నుంచి మంటలు వెలుగొచ్చాయి. రోడ్డు నిర్మాణం తిరిగి ఎప్పుడు ప్రారంభమవుతుందో కూడా అధికారులు చెప్పలేక పోతున్నారు. బయ్యవరం నుంచి అమరావతి వరకు కొంత వరకు రోడ్డు నిర్మాణం జరిగినప్పటికీ రోడ్డు పై ప్రవహించే నీరు అధికంగా ఉండటంతో అక్కడక్కడ కోతకు గురైంది. ఊటుకూరు, బయ్యవరం మధ్య కప్పల వాగుపై నిర్మించ తలపెట్టిన వంతెన నిర్మాణ పనులు కూడా నిలిచి పోయాయి. ఇప్పటికైనా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయటానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



క్రోసూరు - అనంతవరం మధ్య నిలిచిన వరద నీరు

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



రాష్ట్ర మహాసభ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఏపీజీఈ రాష్ట్ర నాయకులు

బెల్లంకొండ, మే 24(ఆంధ్రజ్యోతి): ఏపీజీఈ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ క్రోసూరు తాలూకా యూనిట్ అధ్యక్షుడు శిఖా శ్యామ్‌సన్ పేర్కొన్నారు. శనివారం బెల్లంకొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల 5వ తేదీన రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఆహ్వానిస్తున్నట్లు శ్యామ్‌సన్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ బసవకుమారి, ప్రసాదరావు, వీరయ్య, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

టీకాలు వేసిన వెంటనే నమోదు చేయాలి

ముప్పాళ్ల, మే 24(ఆంధ్రజ్యోతి): పిల్లలకు, గర్భిణులకు టీకాలు వేసిన వెంటనే వి-విన్ పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ గీతాంజలి అన్నారు. ముప్పాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఇమ్యునైజేషన్, వి-విన్ పోర్టల్‌పై వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ గీతాంజలి మాట్లాడుతూ కౌమార దశ బాలికలకు, పిల్లలకు, గర్భిణులకు వేసిన టీకాలను పోర్టల్‌లో నమోదుచేయడం వలన మళ్లీ వారికి తదుపరి టీకాలు వేయడం సులభంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వి-విన్ కో-ఆర్డినేటర్ ప్రశాంత్ శివశంకర్, డాక్టర్ జయకృష్ణ, సీహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, దస్తగిరి, ఏపీటార్ డామియేన్, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎం కృష్ణప్రియ బదిలీ

అమరావతి, మే 24(ఆంధ్రజ్యోతి) ఏపీఎం పనిచేస్తున్న కృష్ణప్రియను గురజాలకు బదిలీ అయ్యారు. బెల్లంకొండ ఏపీఎం ఉప్పశీల ఇక్కడికి ఇన్‌ఛార్జిగా నియమించారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, మే 24 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో శనివారం 22.09 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు ఏఈ రాజా తెలిపారు. ఔకల ద్వారా మాచవరం వంతెల క్యానెల్స్‌కు నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుందన్నారు.

మహానాడు ప్రాంగణానికి చేరుకున్న బాజీ సైకిల్ యాత్ర

పిడుగురాళ్ల, మే 24(ఆంధ్రజ్యోతి): గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సహకారంతో పిడుగురాళ్లకు చెందిన షేక్ బాజీ ఈ నెల 19వ తేదీన పిడుగురాళ్ల నుండి సైకిల్ యాత్ర ప్రారంభించారు. ఆరు రోజుల పాటు సైకిల్‌పై ప్రయాణిస్తూ కడప సమీపంలో నిర్వహించనున్న మహానాడు ప్రాంగణానికి శనివారం ఉదయం బాజీ చేరుకున్నారు. మహానాడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రులు నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, సంధ్యారాణిలను బాజీ కలిసి సైకిల్ యాత్ర వివరాలను వివరించారు. వందల కిలోమీటర్ల సైకిల్ యాత్ర చేపట్టి మహానాడుకు చేరుకున్న బాజీని మంత్రులు ప్రత్యేకంగా అభినందించారు. మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి దేవినేని ఉమా కూడా బాజీని అభినందించారు.



కడపలో మహానాడు ప్రాంగణం వద్ద బాజీని అభినందిస్తున్న మంత్రులు నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, సంధ్యారాణి

సమస్యల పరిష్కారానికి సీపీఐ పోరాటం

● పార్టీ పట్టణ కార్యదర్శి బాబూరావు



సీపీఐ 29వ వార్డు అధ్యక్ష, కార్యదర్శులు సాయికుమార్, రంగస్వామి

మాచర్లటౌన్, మే 24 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ పోరాటం చేస్తుందని సీపీఐ పట్టణ కార్యదర్శి మిద్దపోగు బాబూరావు అన్నారు. పట్టణంలోని 29వ వార్డులో నిర్వహించిన సీపీఐ శాఖ మహాసభలో ఆయన పాల్గొని, మాట్లాడారు. సీపీఐ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం 29వ వార్డు సీపీఐ అధ్యక్షునిగా పఠముల సాయికుమార్, నల్లా రంగస్వామి తోపాటు మరో ఐదుగురు కమిటీ సభ్యులను ఎన్నుకున్నామన్నారు. ఈ సమావేశంలో షేక్ సైదా, కొనవర్తి బ్రహ్మచారి, మండల లక్ష్మయ్య, వెనగంటి చిన రామయ్య, మాచర్ల పెద మంగయ్య, వీరబ్రహ్మచారి, పద్మావతి, అనసూ, ఏసమ్మ పాల్గొన్నారు.

సీఎం, డీసీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం



ప్రజావేదికలో సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

రాజుపాలెం, మే 24(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ చిత్రపటాలకు మండల చౌడవరం దుకాణదారులు సంక్షేమ సంఘం శనివారం క్షీరాభిషేకం చేశారు. సభ్యులు మాట్లాడుతూ.. ఎండీయూ వ్యవస్థను రద్దు చేసి రేషన్ షాపుల ద్వారా పంపిణీని సరుకుల ప్రారంభించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. సంఘం అధ్యక్షుడు పొంగేశ్వరరావు పాల్గొన్నారు.

పెద్దింటమ్మకు ప్రత్యేక పూజలు



పంచామృతాలతో అభిషేకం చేస్తున్న దృశ్యం

అమరావతి, మే 24(ఆంధ్రజ్యోతి): అమరావతి ప్రజల గ్రామదేవత పెద్దింటమ్మ ఆలయ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్న వేడుకలలో శనివారం అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంత రం ప్రత్యేక అలంకరణ చేసి, భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారి పేరు న మహిళలు కుంకుమపూజ నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఆలయార్చకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

సిద్దిపాలెంలో అన్నదానం

క్రోసూరు, మే 24(ఆంధ్రజ్యోతి): క్రోసూరులోని సిద్దిపాలెం ఆంజనేయస్వామి దేవాలయం వద్ద హనుమత్ జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం రం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తమలపాకులు, వడ మాలతోను స్వామివారిని పూజించారు. పూజారులు సహస్రనామార్చనలు నిర్వహించారు. మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ కొండ్రు కాశయ్య పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని పర్యవేక్షించింది.

సాగర్ కుడి కాలువలో పడి రైతు మృతి



బాబునాయక్ (ఫైల్‌ఫోటో)

మాచర్ల రూరల్, మే 24(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తూ నాగార్జున సాగర్ కుడి కాలువలో పడి రైతు మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. మండలంలోని బ్రహ్మానందపురం తండాకు చెందిన కొరంబోత్ బాబునాయక్ (55) తన పొలంలో నీరు పెట్టేందుకు సాగర్ కుడికాలువ బొయ్యారం వద్ద మోటారు వద్దకు వెళ్లారు. మోటారు స్విచ్ ఆన్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తూ కాలుజారి సాగర్ కుడి కాలువలో పడిపోయారు. సమాచారం అందుకున్న తహసీల్దార్ కిరణ్‌కుమార్, విజయపురిసౌత్ ఎస్ఐ షఫీ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాబునాయక్ మృతదేహాన్ని కాలువ నుంచి వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుని కుమారుడు లచ్చిరాం నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ షఫీ తెలిపారు.

ఘనంగా ప్రసన్నాంజనేయస్వామి పూజలు

బెల్లంకొండ, మే 24(ఆంధ్రజ్యోతి): కోళ్లూరు ప్రసన్నాంజనేయస్వామి జయంతి సందర్భంగా బెల్లంకొండ క్రాస్‌రోడ్డు వద్ద నల్లని రోజున శనివారం 1008 అరటిపండ్లతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ పూజారి అనంతశయనం పేర్కొన్నారు. భక్తులకు దేవదాయశాఖ ఏవో వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. సాయంత్రం 8 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమం, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు ఏవో పేర్కొన్నారు.

వైభవంగా ఓంకారేశ్వరస్వామి కల్యాణం

దుర్గి, మే 24 (ఆంధ్రజ్యోతి): దుర్గిలోని శ్రీనగరేశ్వర, నాగేశ్వర, ఓంకారేశ్వర ఆలయంలో శుక్రవారం రాత్రి శ్రీభ్రమరాంబ సమేత ఓంకారేశ్వరస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఎదురుకోల నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కల్యాణాన్ని వీక్షించారు. కార్యక్రమంలో కంబలాయు పెద మల్లయ్య, నూర్యనారాయణ, గురుమూర్తి, వెలిదండి గోపాల్, కృష్ణమూర్తి, బాబు, చిన సాంబయ్య, చలివాది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కనకమ్మకు సన్మానం

రెంటచింతల,మే 24 (ఆంధ్రజ్యోతి): భగవద్గీత శ్లోకాల పోటీల్లో బంగారు పతకం సాధించిన కనకమ్మను మండల ఆర్యవైశ్య సంఘం నేతలు శనివారం సన్మానించారు. కన్యకాపరమేశ్వరీ ఆలయ చైర్మన్ కట్టమూరి వెంకటనాగేశ్వరరావు, గుండా రామూర్తి, కట్టమూరి శ్రీనివాసరావు, నాళం సోదరులు, ఏమూరి కొండలు, వెంకట నర్సయ్య, నాళం నాగేశ్వరరావు, వైవీ సైదయ్య, కెరకయ్య, నేతాజీ పాల్గొన్నారు.



భగవద్గీత పోటీలో బంగారు పతకాన్ని సాధించిన కనకమ్మను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నేతలు

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రు॥ 99854 11226, 99854 11220
99852 07026

లైంగిక వేధింపులపై అవగాహన సదస్సు

నరసరావుపేట లీగల్, మే 24, (ఆంధ్రజ్యోతి): జాతీయ రాష్ట్ర జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు శనివారం స్థానిక మండల న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ విషయాన్ని సంస్థ చైర్మన్ 13వ అదనపు జిల్లా న్యాయాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

సైనిక్ స్కూల్‌కు మనీష్‌రెడ్డి ఎంపిక



రొంపిచర్ల, మే 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రొంపిచర్ల కేరళ మోడల్ పాఠశాలకు చెందిన విద్యార్థి నరాల మనీష్‌రెడ్డి ఆల్ ఇండియా సైనిక్ స్కూల్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గెల్లి గాలిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 5న జరి గిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ 6వ తరగతి పరీక్షకు హాజరయ్యాడని తెలిపారు. కొద్ది రోజుల క్రితం వెలువరించిన ఫలితాల్లో సీటు సాధించినట్టు పేర్కొన్నారు. విద్యార్థి మనీష్‌రెడ్డిని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

నేడు అంగలూరు అమ్మవారి తిరునాళ్ల

ఈపూరు, మే 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంగులూరు గ్రామంలో ఉన్న నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారు తిరునాళ్ల ఆదివారం జరుగుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తిరునాళ్లకు వచ్చు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

రైల్లో పోగొట్టుకున్న బ్యాగ్ అందజేత



పోగొట్టుకున్న బ్యాగ్‌ను ప్రయాణికురాలికి అందజేస్తున్న కానిస్టేబుల్ రామరాజు

దాచేపల్లి, మే 24(ఆంధ్రజ్యోతి): జన్మభూమి సూపర్ ఫాస్ట్ రైలులో బ్యాగు మరచి పోయి నడికూడి స్టేషన్‌లో దిగిన మహిళా ప్రయాణికురాలికి దానిని శనివారం తిరిగి అందజేశారు. తెలంగాణాలోని సూర్యాపేటలో ఉన్న నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న సోన్యా వర్ధని ఈ నెల 23న విశాఖపట్నం నుంచి వస్తూ.. నడికూడి రైల్వే స్టేషన్‌లో దిగింది. తన బ్యాగ్‌ను రైలులోనే మరచిపోయినట్లు గుర్తించి, అక్క డే ఉన్న రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చింది. కానిస్టేబుల్ రామరాజు మిర్యాలగూడ ఆర్‌పీఎఫ్ పోలీసులకు సమాచారం ఇచ్చి.. ట్రాలీ బ్యాగ్‌ను స్టేషన్‌కు తెప్పించి బాధితురాలికి అందజేశారు. బ్యాగ్‌లో విలువైన సర్టిఫికెట్లు, ఇతర వస్తువులు ఉన్నాయని, రైల్వే పోలీసులు తక్షణ స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు.

బాలికలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

● కమిషన్ సభ్యురాలు పద్మావతి



మాట్లాడుతున్న కమిషన్ సభ్యురాలు పద్మావతి

దాచేపల్లి, మే 24 (ఆంధ్రజ్యోతి): బాలికలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, జీవితంలో ధైర్యంగా ఎదగాలని ఏపీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తు ల పద్మావతి సూచించారు. శనివారం కిశోరి బాలికల విద్య ప్రాముఖ్యత గురించి పలు అం శాలు వెల్లడించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డులను పరిశీలించారు. మునిసిపల్ కమిషనర్ అప్పారావు, ఎంపీడీవో రవికుమార్, ఆర్‌ఐ శరత్ కుమార్, సీడీపీవో అరుణ పాల్గొన్నారు.

సాగర్ కుడి కాలువలో పడి రైతు మృతి

మాచర్ల రూరల్, మే 24(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తూ నాగార్జున సాగర్ కుడి కాలువలో పడి రైతు మృతిచెందిన సంఘటన శనివారం జరిగింది. మండలంలోని బ్రహ్మానందపురం తండాకు చెందిన కరెంటోత్ బాబునాయక్ (55) పొలంలో నీరు పెట్టేందుకు సాగర్ కుడికాలువ బొయ్యారం వద్ద మోటారు వద్దకు వెళ్లాడు. మోటారు స్విచ్ ఆన్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తూ కాలుజారి సాగర్ కుడి కాలువలో పడిపోయాడు. సమాచారం అందుకున్న తహసీల్దార్ కిరణ్‌కుమార్, విజయపురిసౌత్ ఎస్‌ఐ షఫీ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని కాలువ నుంచి వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల పట్టణంలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుని కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ షఫీ తెలిపారు.

చెరువులు అధ్వానం.. తాగునీటి పథకాలు నిర్వీర్యం

● పిచ్చి చెట్లు పెరిగి బలహీనంగా మారిన చెరువు కట్టలు
● మరమ్మతులకు నోచుకోని తీరు
● ప్రజలకు తప్పని తాగునీటి కష్టాలు



శావల్యాపురంలో పిల్లర్‌లు లేని తాగునీటి చెరువు



వేల్పూరులో మోటర్లతో నిండిపోయిన బావి



బొందిలిపాలెంలో నిరుపయోగంగా ఉన్న తాగునీటి పథకం

శావల్యాపురం, మే 24(ఆంధ్రజ్యోతి): కొన్నేళ్లుగా పలు గ్రామాల్లో తాగునీటి చెరువులు మరమ్మతులకు నోచుకోక అధ్వానంగా మారాయి. వాటికి అనుసంధానంగా ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన తాగునీటి పథకాలు కూడా నిర్వీర్యమయ్యాయి. దాంతో ఎన్ని ప్రభుత్వాలు మారినా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తాగునీటి కష్టాలు మాత్రం తప్పడం లేదు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అమృత్ సరోవర్ పథకం ద్వారా తాగునీటి చెరువులు బాగు చేస్తామని నాయకులు నానా హడావిడి చేశారే తప్ప అది మాటలకు మాత్రమే పరిమితమైంది. చెరువుల్లో పూడిక పెరిగిపోవడం, చెరువు కట్టలపై పిచ్చిచెట్లు పెరిగి కట్టలు బలహీనంగా మారడంతో చెరువులు నింపిన వెంటనే నీరు బయటకు వెళ్లిపోతోంది. మరమ్మతుల కారణంగా తాగునీటి పథకాలు కూడా నిలిచిపోయాయి. దీంతో ప్రజలు నీటిని కొనుక్కొని తాగాల్సిన పరిస్థితి నెలకొంది.

శావల్యాపురం మండలంలోని 15గ్రామపంచాయతీల్లో 13 రక్షిత మంచినీటి పథకాలు, 3 సమగ్ర రక్షిత మంచినీటి పథకాలున్నాయి. బొందిలిపాలెం, శానంపూడి, కనమర్లపూడి, ఇర్లపాడు, గంటవారిపాలెం గ్రామాల్లో తాగునీటి చెరువులు మరమ్మతులకు గురవ్వడంతో పథకాలు నిలిచిపోయాయి. ఇటీవల శానంపూడి, గంటవారిపాలెం, కనమర్లపూడి గ్రామాల్లో బోర్లు ద్వారా తాగునీటి పథకాలకు నీటిని సరఫరా చేస్తున్నారు. వేల్పూరులో జల్‌జీవన్‌మిషన్ ద్వారా కోట్లు ఖర్చుచేసి ఇంటింటికీ పైప్‌లైన్‌లు వేశారే గాని సంప్ వద్ద మరమ్మతులు ఉండడంతో తాగునీటి సరఫరా జరగడం లేదు. గ్రామంలో ని బావులకు మోటర్లు బిగించుకొని ప్రజలు తాగునీటిని సర్దుబాటు చేసుకొంటున్నారు. కారుమంచి, మతుకుమల్లి గ్రామాల్లో గతంలో వేసిన పైపులు చిన్నవి కావడంతోపాటు కొంద రు మోటర్లు బిగించంతో చివరి ఇళ్ల వరకు నీటిసరఫరా జరగట్లేదు. చిన్నకంచెర్ల, ముండ్రువారిపాలెం గ్రామాలకు ఒకే చెరువు, వయ్యక ల్లు, గుంటుపాలెం, బాస్కర్ నగర్ గ్రామాలకు ఒకే చెరువు కావడంతో వచ్చేనీరు సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. కమర్లపూడిలో చెరువుతో పాటు తాగునీటి పథకం కూడా శిధిలావస్థకు చేరడంతో త్వరలో పడగొట్టేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శావల్యాపురంలో తాగునీటి పథకానికి ఫిల్టర్ బెడ్లు మరమ్మతులకు గురవ్వంతో నీటిని శుద్ధిచేయకుండానే గ్రామంలోకి వదులుతున్నారు. చెరువు నుంచి నీటిని వాటర్ ట్యాంక్‌కి ఎక్కించే దగ్గర పైపులు శిధిలావస్థకు చేరడంతో రెండు మోటర్లు ఉన్నా ప్రయోజనం లేకుండా పోయింది. గ్రామంలోని చివరి ఇళ్ళ వరకు నీరు పంపి ణీ కావడం లేదు. కొన్ని గ్రామాల్లో చెరువులు, తాగునీటి పథకాల నిర్వహణ బాగలేక జల్‌జీవన్‌మిషన్ పనులు కూ డా నిరుపయోగంగా మారాయి. ప్రభుత్వం స్పందిం చి తాగునీటి చెరువులు, పథకాలను బాగుచేయించి ఇంటింటికీ నీరివ్వాలని ప్రజలు కోరుతున్నారు.

29 మందికి సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మే 24 (ఆంధ్రజ్యోతి): అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందుతున్న నియోజకవర్గానికి చెందిన వారికి ఆర్థిక సాయం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పంపిణీ చేశారు. మొత్తం 29 మందికి రూ.17లక్షల 71వేల విలువైన చెక్కులను ఆయన అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరీముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, మల్లిబాబు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సంస్థ రక్తదాన శిబిరం

రక్తదానంతో మరొకరి ప్రాణాలు నిలబెడుతున్నామనే వాస్తవాన్ని రక్తదాతలు గ్రహించాలని, రక్తం ఇస్తే అనారోగ్యం పాలవుతామనే అపోహను విడనాడాలని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శనివారం అన్నారు. చిలకలూరిపేట తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. రక్తదాతలను అభినందించారు. రక్తదాతలకు ప్రశంసాపత్రాలను ఆయన అందజేశారు. మొత్తం 20 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి జంపని భాస్కరరావు, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు, చుక్కా విన్సెంట్ పాల్ తదితరులు పాల్గొన్నారు. కాగా రక్తదాన శిబిరంలో పసుమర్రు గ్రామ సచివాలయం-1 సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ అఫ్రోజ్ రక్తదానం చేశాడు.

బాధితులతో మర్యాదగా వ్యవహరించాలి

● ఎస్పీ కంచి శ్రీనివాసరావు



ఏపీపీ లక్ష్మీరామ్‌నాయక్‌ను సన్మానిస్తున్న ఎస్పీ తదితరులు

నర్సరావుపేట లీగల్, మే 24 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం పల్నాడు జిల్లాస్థాయి నేర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను హేతుబద్ధంగా విశ్లేషించి తగ్గించాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌లను ఆశ్రయించే బాధితులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించి, సున్నితమైన భాషతో మాట్లాడాలని, వారితో మమేకమై సమస్యలను ఓపికగా విని, వారికి న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించాలని పోలీస్ అధికారులకు సూచించారు. మహిళలు, బాలికలు, చిన్నారుల ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, వారికి సం బంధించిన కేసుల విచారణ సమయంలో తప్పనిసరిగా మహిళా పోలీస్ అధికారి గానీ, సిబ్బంది గానీ ఉండేటట్లుగా చూసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్దిష్ట సమయంలోగా చర్యలు చేపట్టి, పోర్టల్‌లో డాక్యుమెంట్లను అప్లోడ్ చేయాలన్నారు. పోక్సో కేసులు, మహిళలపై జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ప్రాపర్టీ కేసులు, మిస్సింగ్ కేసులు మొదలైన కేసుల దర్యాప్తు త్వరగా పూర్తి చేయాలని, సదరు నేరాలు అరికట్టే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని, వేగ నియంత్రకాలు ట్రాఫిక్ సూచనలను తెలిపే సైన్ బోర్డులను అవసరమైన చోట స్టాప్ బోర్లను ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నేర సమీక్షలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక పిటిషన్లు, పోక్సో, ప్రాపర్టీ, చీటింగ్ కేసులు, 174 సీ ఆర్పీసీ కేసులు, మిస్సింగ్ కేసులు, గంజాయి, నాటు సారాల కట్టడికి తీసుకోవలసిన చర్యల గురించి సమీక్షించారు. ఈ నెలలో ఈపూరు, ముప్పాళ్ళ చిలకలూరిపేట రూరల్, నరసరావుపేట ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లోని 5 కేసుల్లో కోర్టు శిక్షవిధించింది. నరసరావుపేట ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ నందు తన్నీరు అంకమ్మరావు ముళ్ళపంది అనే ముద్దాయికి జీవిత ఖైదు వేయించడానికి, ముప్పాళ్ళ చిలకలూరిపేట రూరల్ ఈపూరు కేసుల్లో జీవిత ఖైదు శిక్షలు వేయించడానికి కృషి చేసిన పోలీసు అధికారులను, సాక్ష్యాలను, నేరం జరిగిన ఇతి వృత్తాంతాలను ప్రాసిక్యూషన్ ముందు ప్రవేశపెట్టిన ఏపీపీ దేశిరెడ్డి మల్లారెడ్డి, సిరాజుద్దీన్ (జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్), లాల్‌సింగ్ లక్ష్మీరాం నాయక్ (సీనియర్ ఏపీపీ)లను ఎస్పీ మెమొంటోతో సత్కరించారు. సమావేశంలో అదనపు ఎస్పీ అడ్మిన్ జేవీ సంతోష్, డీఎస్పీలు నాగేశ్వరరావు, ఎం హనుమంతరావు, ఆర్‌ఐలు, సీఐలు, ఎస్‌లు పాల్గొన్నారు.

రైలు కింద పడి వ్యక్తి మృతి

నరసరావుపేట లీగల్, మే 24(ఆంధ్రజ్యోతి): రైలు కిందపడి వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన ఘటన పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో శనివారం రాత్రి జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఓ గుర్తు తెలియని వ్యక్తి శనివారం రాత్రి కొండవీడు ఎక్స్‌ప్రెస్‌కు ఎదురుగా వెళ్లి బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుడు పింక్‌రంగు నిండు చేతుల చొక్కా, నలుపు రంగు కాటన్ ప్యాంటు ధరించి ఉన్నాడని వెల్లడించారు. మృతదేహాన్ని నరసరావుపేట ప్రభుత్వాస్పత్రి మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. అతడి ఆచూకీ తెలిసినవారు నరసరావుపేట రైల్వే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

నాదెండ్ల, మే 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుంటూరు - కర్నూలు రహదారిపై నుదురుపాడు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద మోటారు బైక్‌ను కారు ఢీకొన్న ఘటనలో శనివారం సాయంత్రం ఒకరు మృతి చెందారు. బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామానికి చెందిన సిరిమళ్ల బోసు(30) బైక్ పై గుంటూరు నుంచి వస్తున్నాడు. నరసరావుపేట వైపు నుంచి గుంటూరు వెళ్లే కారు నుదురుపాడు ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగుతూ బోసు బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న నాదెండ్ల ఎస్‌ఐ పుల్లారావు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదంపై దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన వెంటనే కారులో ఉన్న వారు పరారైనట్లు ఎస్‌ఐ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని మార్చురీకి తరలించారు.


10వ తరగతి విద్యార్థికి ఆర్థిక సాయం

రొంపిచర్ల, మే 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొత్తపల్లి జడ్పీ పాఠశాలలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన పఠాన్ రంజాన్‌బీకి శనివారం ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన నందిగం జాషువా రూ.5వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికార్జునరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మావోయిస్టుల మృతదేహాలను కుటుంబసభ్యులకు ఇవ్వాలి

వినుకొండటౌన్, మే 24 (ఆంధ్రజ్యోతి): ఇటీవల చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పజెప్పాలని ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి తోట ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వివిధ ప్రజాసంఘాల నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన 27మంది మావోయిస్టులు మృతి చెందారని, కేంద్ర హోం శాఖ ప్రకటించినప్పటికీ మృతదేహాలను వారి కుటుంబసభ్యులకు ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డుకున్నారని, ఏపీ హైకోర్టులో వారి కుటుంబసభ్యులు పిటిషన్ దాఖలు చేయడంతో మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పజెప్పాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా హైకోర్టు తీర్పు ప్రకారం మృతదేహాలను కుటుంబసభ్యులకు ఇవ్వాలని, శాంతి చర్చలకు సిద్ధమని, కాల్పుల విరమణ ప్రకటించిన మావోయిస్టు అగ్ర నాయకుడు నంబాళ్ల కేశవరావు, సజ్జా నాగేశ్వరరావు తదితరులను కేంద్ర, రాష్ట్ర బలగాలు కాల్చి చంపడం సరైంది కాదని అన్నారు. కార్యక్రమంలో పీడీఎం రాష్ట్ర నాయ కులు వై వెంకటేశ్వర రావు, ఎంఎల్ పార్టీ పట్టణ కార్యదర్శి ఫిరోజ్, వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ ప్రసాద్, చిన్న, బత్తుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై అవగాహన



పనికిరాని ప్లాస్టిక్ వస్తువులను డస్ట్‌బిన్‌లో వేస్తున్న ఎంపీడీవో పుట్టారెడ్డి, ఇతర అధికారులు


వినుకొండ, మే 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణ నందు ఎంపీడీవో పుట్టారెడ్డి అధ్యక్షతన పర్యావరణ దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టారెడ్డి మాట్లాడుతూ పంచాయతీల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని, కాలుష్యాన్ని అరికట్టి భవిష్యత్ తరాలను కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుందరరెడ్డి, ఏవో రవి, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ పి.ప్రభాకర్, ఏపీవో కట్టా నాగేశ్వరరావు, నడిగడ్డ మాజీ సర్పంచ్ గోవిందరాజులు, వీరాంజనేయులు, వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల దుష్ఫలితాలపై అవగాహన

ఈపూరు, మే 24 (ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాల వల్ల కలుగు దుష్ఫలితాలను వివరిస్తూ ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యం లో కేర్ కార్యక్రమం ద్వారా శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈపూరు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద సీఐ డీ వెంకటేశ్వర్లు మాట్లాడు తూ మద్యపానం, గంజాయి, డ్రగ్స్‌నాటు సారాయి వల్ల కలుగు నష్టాల ను వివరించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ కే శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

యోగా అభ్యాసంతో సమూలమైన మార్పులు

● వెంకటేశ్వర యోగా సేవాకేంద్రం వ్యవస్థాపకుడు వెంకటేశ్వర గురూజీ



యోగా అభ్యాసకులతో నిర్వాహకులు కూనిశెట్టి వెంకటజనార్ధనరావు, కమిషనర్ ఎం జశ్వంత్‌రావు తదితరులు

నరసరావుపేట టౌన్, మే 24 (ఆంధ్రజ్యోతి): నిత్యం యోగా అభ్యాసం చేసినప్పుడే సమూలమైన మార్పులు సాధ్యం అవుతాయని వెంకటేశ్వర యోగా సేవాకేంద్రం వ్యవస్థాపకుడు వెంకటేశ్వర గురూజీ అన్నారు. శనివారం నరసరావుపేట పట్టణంలోని పట్టాభిరామస్వామి ఆలయం ప్రాంగణంలోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో ఉచిత యోగా శిక్షణ శిబిరం ముగింపు ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ సమూలమైన మార్పులు అంటే శారీరక, మానసిక, భౌతిక, ఆత్మపరమైన మార్పులు అన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే అనుకున్న కార్యాలు నిర్వర్తించగలమన్నారు. కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ కమిషనర్ ఎం జశ్వంత్ రావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగా ఉపయోగాలపై అవగాహన కార్యక్రమాలు మొదలుపెట్టారన్నారు. మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా తరగతులు మండలాల్లో, పట్టణంలో నిర్వహించనున్నారని తెలిపారు. కలెక్టర్ కార్యాలయం సమీపంలో సోమవారం నుంచి యోగా తరగతులు నిర్వహిస్తారన్నారు. పట్టణంలో 7, 8 చోట్ల యోగాభ్యాసం కోసం స్థలాలు గుర్తించామన్నారు. అనుభవం ఉన్న మాస్టర్ ట్రైనర్‌లను తీసుకెళ్లి నిర్వహిస్తామని చెప్పారు. కాగా శిక్షణకు 28 రోజుల పాటు హాజరైన యోగాభ్యాసకులకు నిర్వహకులు కూనిశెట్టి వెంకటజానార్ధనరావు, మున్సిపల్ కమిషనర్ ఎం జశ్వంత్‌రావులు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో కన్వీనర్ కూనిశెట్టి అనూరాధ, సహాయ గురువులు మల్లేశ్వరి, పెండ్యాల రామ సత్యనారాయణ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

● జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జేసీ సూరజ్ ధనుంజయ్ గనోరే, ఇతర అధికారులు

నరసరావుపేటటౌన్, మే 24 (ఆంధ్రజ్యోతి) : పల్నాడు జిల్లా కలెక్టర్ పీ అరుణ్‌బాబు జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ప్రతి నెల నాలుగో శనివారం ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీలకు ప్రజాసమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నారు. ఈ నెల నాలుగో శనివారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ అర్జీలను అందించి సమస్యలను తెలియజేశారు. దీనిపై తక్షణమే స్పందించిన జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే సంబంధిత శాఖలకు ఆయా ఫిర్యాదులను అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించ వలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుమారుగా 32 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన వర్గాలు వారి సమస్యల కోసం ప్రత్యేకంగా చొరవ తీసుకొని ప్రతి నెల నాలుగో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఈ అవకాశం ప్రజ లు ఉపయోగించుకోవాలి అన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో మురళి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మూడు విడతలుగా మీజిల్స్ నివారణ చర్యలు

● డీఎంహెచ్‌వో డాక్టర్ బీ రవి

నరసరావుపేట లీగల్, మే 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మీజిల్స్, రూబెల్లా ఎలిమినేషన్ కార్యక్రమం జిల్లాలో మూడు విడతలు గా నిర్వహించనున్నట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ బీ రవి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26వ నుంచి 31వ తేదీ వరకు, జూన్ 23 నుంచి 28వ తేదీ వరకు, జూలై 21 నుంచి 26వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈఎంఆర్ వ్యాక్సిన్ మొదటి డోసు 9, 12 నెలల మధ్య రెండో డోసు 16, 24 నెలల మధ్య పిల్లలకు వేస్తామన్నారు. ఈ వ్యాక్సిన్ వేయడం వల్ల పిల్లల్లో ఆటలమ్మ, రూబెల్లా వ్యాధులు రాకుండా నివారించవచ్చునన్నారు. కార్యక్రమంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలకి మొదటి డోసు రెండో డోసు వేయించుకొని పిల్లలకి ఈ స్పెషల్ డ్రైవ్‌లో వ్యాక్సినేషన్ వేస్తామన్నారు. ఈ కార్యక్రమం ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాల్లో జరుగుతుందన్నారు. ఈ వ్యాక్సిన్ వేయించుకొని పిల్లల తల్లిదండ్రులు వారి పరిధిలోని ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య కార్య కర్తలను ఆశలను అంగన్వాడీ కార్యకర్తలను సంప్రదించి ఈ స్పెషల్ డ్రైవ్‌లో వాక్సినేషన్ వేయించుకోవాల్సిందిగా ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా టీకాల అధికారి గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

ఎంఏఎంలో ప్రాంగణ ఎంపికలు



ఎంపికైన విద్యార్థులు అభినందిస్తు న్న చైర్మన్ శేషగిరిరావు, డైరెక్టర్ శ్రావ్య తదితరులు

నరసరావుపేట టౌన్, మే 24(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంఏఎం కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ విద్యార్థులకు మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ సహకారంతో ప్రాంగణ ఎంపికలు జరిగాయని కళాశాల డైరెక్టర్ దరుకూరి శ్రావ్య శనివారం తెలిపారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో హైదరాబాద్ త్రిషోల్డ్ సొల్యూషన్స్ ఐదు గురిని, ఇన్ఫోకస్ బ్యాక్ గ్రౌండ్ చెక్స్ 9 మందిని, ఆక్రోసాఫ్ట్ సొల్యూషన్స్ ముగ్గురిని ఉద్యోగాలకు ఎంపిక చేశారని ప్రిన్సిపాల్ ఎస్ రామారావు అన్నారు. ఇటువంటి డ్రైవ్‌లు తరుచు నిర్వహించడం ద్వారా విద్యార్థులందరికి ఉద్యోగావకశాలు కల్పిస్తామని చైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు అన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అధ్యాపకులు నవీన్, సితార, రాధిక, ఫణిబాబు, రవిశంకర్ తదితరులు అభినందించారు.

దివ్యాంగురాలికి ట్రైసైకిల్ అందజేత



ట్రై సైకిల్ అందజేస్తున ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు

చిలకలూరిపేట, మే 24 (ఆంధ్రజ్యోతి): ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట వారి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని సుగాలి కాలనీ అంగన్‌వాడీ కేంద్రం వద్ద జరిగిన కార్యక్రమంలో ఒక దివ్యాంగురాలికి ట్రైసైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహిళలకు వివిధ చట్టాలపై న్యాయ వాదులు మాదాసు భానుప్రసాద్, శ్రీనివాసరావులతో అవగాహన కల్పించారు.

రాష్ట్ర స్థాయి స్విమ్మర్స్, వాటర్ పోలో జట్ల ఎంపిక

నరసరావుపేట కల్చరల్, మే 24(ఆంధ్రజ్యోతి). పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడానికి సీనియర్ స్విమ్మర్స్, వాటర్ పోలో జట్ల ఎంపిక చేయనున్నట్లు అసోసియేషన్ సెక్రటరీ వైవీ సుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ స్విమ్మర్స్ ఎంపిక 25వ తేదీ ఎస్ఎస్ఎన్ కళాశాల స్విమ్మింగ్ పూల్ నందు జరుగునని చెప్పారు. జూన్ 1వ తేదీన వాటర్ పోలో జట్ల ఎంపిక జరుగునని తెలిపారు. సీనియర్ స్విమ్మింగ్‌లో పాల్గొనటానికి వయస్సు 2010వ సంవత్సరం లేదా అంతకు ముందు జన్మించిన వారై ఉండాలని చెప్పారు. వాటర్ పోలోలో పాల్గొనాలనుకునేవారు 2008 ముందు జన్మించిన వారై ఉండాలని చెప్పారు. సెలక్షన్స్‌లో పాల్గొనాలనుకునే వారు స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా గుర్తింపు కార్డు కలిగి ఉండి, ఈ నెల 25 తేదీ ఉదయం 6 గంటలకు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 8296374963 నంబరులో సంప్రదించాలని కోరారు.

పది సప్లిమెంటరీ పరీక్షలకు 78 శాతం హాజరు

● డీఈవో ఎల్ చంద్రకళ

నరసరావుపేటటౌన్, మే 24(ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లాలో పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు శనివారం 25 కేంద్రాల్లో 78 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని డీఈవో ఎల్ చంద్రకళ తెలిపారు. ఆరో రోజు జరిగిన జీవశాస్త్రం పరీక్షకు 25 33 మంది విద్యార్థులకు గాను 1970 హాజరు అయ్యారన్నారు. జిల్లాలో పరీక్ష కేంద్రాలను పరిశీలించడానికి నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారన్నారు. జిల్లాలోని సార్వత్రిక విద్యా పీఠం పదో తరగతి పరీక్షలు 6 కేంద్రాల్లో, ఇంటర్మీడియేట్ పరీ క్షలు 4 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో జరిగాయన్నారు. సార్వత్రిక విద్యాపీఠం ఆరో రోజు జరిగిన పదో తరగతి సాంఘీక శాస్త్రపరీక్షకు 167 మందికి గాను 132మంది 79 శాతం విద్యా ర్థులు హాజరైయ్యారన్నారు. ఇంటర్మీడియేట్‌లో జీవశాస్త్రం/ వాణిజ్య / వ్యాపారశాస్త్రం పరీక్షలకు 129 మంది విద్యార్థులకు గాను 106 మంది 82శాతం మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు మొత్తం 14 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారని చెప్పారు.